



Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | అన్నమయ్య జిల్లా | సంచిక : 270 | ఆదివారం 22 మార్చి 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



# భీతిల్లుతున్న పశ్చిమాసియా

- దాడులు-ప్రతిదాడులతో తీవ్రమైన పోరు
- ఇరాన్ అణు కేంద్రంపై అమెరికా-ఇజ్రాయిల్ దాడి
- హిందూ మహా సముద్రంలోని యూఎస్-బ్రిటన్ సైనిక స్థావరంపై బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిన ఇరాన్
- అయోమయంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్
- అదనపు దళాలను తరలిస్తున్న యూఎస్
- ఇంతటితో ఆగం : మొజ్తాబా ఖమేనీ

టెహరాన్ - సూర్య వాస్తవం

మధ్యప్రాచ్యంలో పోరు రోజురోజుకూ తీవ్రతరం అవుతోంది. అమెరికా-ఇజ్రాయిల్ సేనలు శనివారం ఇరాన్‌లోని నతంజ్ అణు కేంద్రంపై దాడి చేశాయి. అయితే ఈ దాడి కారణంగా ఎలాంటి రేడియో ధార్మిక పదార్థాలూ వ్యాపించలేదనీ, ప్రజల ప్రాణాలకు వచ్చిన ముప్పేమీ లేదని ఇరాన్ వార్తా సంస్థ తస్నిమ్ వెల్లడించింది. నతంజ్‌లోని షాహిద్ అహ్మదీ రోషన్ అణు శుద్ధి కేంద్రంపై జరిగిన దాడిని క్రిమినల్ చర్యగా ఇరాన్ అణు ఇంధన సంస్థ అభివర్ణించింది. ఈ దాడి అణ్వాయుధాల వ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్‌పీటీ) సహా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తోందని ఆరోపించింది. యుద్ధం మొదలైన తర్వాత మొదటి వారంలో కూడా ఇదే కేంద్రంపై జరిగిన దాడిలో అనేక భవనాలు దెబ్బతిన్నాయి. గతేడాది జూన్‌లో 12 రోజుల పాటు జరిగిన యుద్ధంలో సైతం ఈ కేంద్రంపై ఇజ్రాయిల్ వైమానిక

- మిగతా 2లో..

# ఇరాన్ అధ్యక్షుడితో మాట్లాడిన మోడీ

## - ఈద్, నౌరూజ్ శుభాకాంక్షలు తెలిపిన భారత ప్రధాని

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

ప్రధాని మోడీ శనివారం ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌కు ఈద్, నౌరూజ్ సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు. ఈ పండుగకాలం పశ్చిమాసియాకు శాంతి, స్థిరత్వం, శ్రేయస్సును తీసుకు వస్తుందని ఆశాభావం

- మిగతా 2లో..



# భవిష్యత్తులో ద్రవ్యోల్బణం ఖాయం

- మోడీ సర్కారువి డొల్లమాటలు
- లోక్‌సభలో ప్రతిపక్షనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

పశ్చిమాసియాలో సంఘర్షణలు తీవ్రమవుతున్న నేపథ్యంలో రూపాయి విలువ పడిపోవడం, పారిశ్రామిక ఇంధన ధరలు పెరగడంపై లోక్‌సభలో విపక్షనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో భారత్‌లో ద్రవ్యోల్బణం ఖాయమని హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతత్వంలోని బీజేపీ ప్రభుత్వం స్పష్టమైన ఆర్థిక వ్యూహానికి బదులుగా డొల్ల మాటలు మాట్లాడుతోందని విమర్శించారు. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ శుక్రవారం 93 మార్కు కంటే దిగువకు పడిపోయిందని రాహుల్ గాంధీ ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

- మిగతా 2లో..





## సమాజంలో కొరవడుతున్న సున్నితత్వం !

### - చీఫ్ జస్టిస్ ఆందోళన

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

సమాజంలో కొరవడుతున్న సున్నితత్వం పట్ల చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేశారు. తమ రోజువారీ పనులతో బిజీ బిజీగా గడిపే వ్యక్తులు కూడా ఎక్కడైనా రోడ్డు ప్రమాదాలు జరిగితే చాలు వెంటనే కారు దిగి పరుగులు పెడతారని, ఇంతా చేసి మృత్యుముఖంలో వుండే బాధితులకు సాయం చేయడానికి కాదని, తమ సోషల్ మీడియాలో పోస్టు చేసేందుకు వీడియోలు తీసుకోవడానికని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనుమానితులుగా పేర్కొంటున్న వారి ముఖాలు, పేర్లు, ఇతర వివరాలను పోలీసులు సోషల్ మీడియా


- మిగతా 2లో..

# శ్రీవారి క్షేత్ర పవిత్రతను కాపాడటమే మా ప్రధాన లక్ష్యం

## - తిరుమలలో సీఎం చంద్రబాబు

తిరుమల - సూర్య వాస్తవం

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువై ఉన్న తిరుమల క్షేత్ర పవిత్రతను కాపాడటం, భక్తుల మనోభావాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తిరుమలలో శనివారం ఆయన టీటీడీ ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, భక్తుల విశ్వాసాన్ని మరింతగా చూరగొనేలా, పారదర్శకమైన,




అత్యున్నత ప్రమాణాలతో కూడిన సేవలు అందించాలని అధికారులను దిశానిర్దేశం చేశారు.

**సాంకేతికతతో సామాన్యులకు పెద్దపీట**

సామాన్య భక్తులు క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. టెక్నాలజీ సహాయంతో భక్తుల రద్దీని సమర్థవంతంగా నియంత్రించి, వారికి సులభంగా, త్వరితగతిన

- మిగతా 2లో..



## నగదు రహిత ఆరోగ్య భద్రత పథకానికి రూ.22 కోట్లు

- ఉద్యోగులకు డిజిటల్ హెల్త్ కార్డులు
- జీవో జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్ - సూర్య వాస్తవం

ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నగదు రహిత ఆరోగ్య భద్రత పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో భట్టి విక్రమార్క ప్రకటించిన విషయం విదితమే. దానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 73ని

- మిగతా 2లో..

# మూడు దశల్లో ఆలయ అభివృద్ధి

## - 'భద్రాద్రి'పై సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష

హైదరాబాద్ - సూర్య వాస్తవం

భద్రాచలంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మూడు దశల్లో అక్కడి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. ఆ మేరకు ప్రణాళికలు రూపొందించాలని ఆయన ఉన్నతాధికారులను ఆదేశించారు. భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష

- మిగతా 2లో..



సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## గ్లోబల్ డెస్టినేషన్‌గా ఉత్తరాంధ్ర

-- కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

2లో

## ఎమ్మెల్యే శ్రీధర్‌కు అధిష్టానం క్లీన్‌చిట్ ఇచ్చిందా?

- జనసేన కార్యక్రమాల్లో పాల్గొనడంపై బాధితురాలు నిలదీత

2లో

# ఇరాన్ అధ్యక్షుడితో మాట్లాడిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తంచేశారు. ఇరాన్ నాయకుడితో జరిపిన ఫోన్ సంభాషణలో మోడీ ఇరాన్‌లో కీలక మౌలిక సదుపాయాలపై జరిగిన దాడులను ఖండించారు. ఈ దాడులు ప్రాంతీయ స్థిరత్వానికి ముప్పు కలిగిస్తాయని అన్నారు. ప్రపంచ సరఫరా గొలుసులకు అంతరాయం కలిగిస్తాయని నొక్కి చెప్పారు. నౌకాయాన స్వేచ్ఛను పరిరక్షించాలనీ, షిప్పింగ్ మార్గాలు తెరిచి సురక్షితంగా ఉండేలా చూడాలని దాని ప్రాముఖ్యతను మోడీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ మేరకు మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

# భవిష్యత్తులో ద్రవ్యోల్బణం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

"డాలర్‌తో పోలిస్తే రూపాయి బాగా బలహీనపడడం, పారిశ్రామిక ఇంధన ధరలు విపరీతంగా పెరగడమనేవి రాబోయే ద్రవ్యోల్బణానికి స్పష్టమైన సంకేతాలు. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారత స్టాక్ మార్కెట్ నుంచి పెట్టుబడులను ఉపసంహరించుకుంటారు. మోడీ ప్రభుత్వం దీనిని సాధారణమని అనుకోవచ్చు. కానీ వాస్తవంలో ఉత్పత్తి, రవాణా మరింత ఖరీదైనవిగా మారుతాయి. ఎంఎస్ఎంఈలు తీవ్రంగా దెబ్బతింటాయి. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతాయి. ఎఫ్ఐఐల డబ్బు మరింత వేగంగా బయటకు తరలిపోతుంది. ఇది స్టాక్ మార్కెట్‌పై మరింత ఒత్తిడిని పెంచుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఇది ప్రతి కుటుంబంలో ఉన్న వ్యక్తి జేబుపై ప్రత్యక్షంగా తీవ్ర ప్రభావం చూపుతుంది. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల తర్వాత పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ ధరలు కూడా పెరుగుతాయి." అని రాహుల్ గాంధీ వెల్లడించారు.

# సమాజంలో కొరవడుతున్న సున్నితత్వం !

(మొదటి పేజీ తరువాయి)

హ్యాండిల్‌లో పెట్టడానికి సంబంధించిన రిట్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్ ఈ వ్యాఖ్యలు చేశారు. నిందితులను ఫోటోలు తీసుకోవడానికి, వారి చేతులకు సంకెళ్ళు వేసి బహిరంగంగా చూపించడానికి అనుమతించడం ద్వారా పోలీసులు మీడియాతో సహకరిస్తున్న తీరును పిటిషన్‌దారు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. రాజ్యాంగంలో 21వ అధికరణ ప్రకారం, నిందితుడు గౌరవంతో జీవించే ప్రాథమిక హక్కును తీవ్రంగా ఉల్లంఘించడం కిందకు వస్తుందని పిటిషనర్ హేమేంద్ర పటేల్ తరపున న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్ తెలిపారు. దీనివల్ల నిందితులపై ప్రజల్లో ఆగ్రహం పెరుగుతుందన్నారు. పైగా క్రిమినల్ జస్టిస్ వ్యవస్థకు విఘాతం కలుగుతుందన్నారు.

దానిపై జస్టిస్ జోమాల్యా బాగ్చి స్పందిస్తూ, పోలీసులు తటస్థ వైఖరితో నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. అటు నిందితులు, ఇటు బాధితులు ఎవరి పక్షాన నిలబడరాదన్నారు. పైగా మీడియాలో ఇలాంటివి షేర్ చేయడం వల్ల స్వేచ్ఛగా, సక్రమంగా, పారదర్శకంగా విచారణ జరిగే హక్కు దెబ్బతింటుందన్నారు. ప్రజాభిప్రాయాన్ని బట్టి కాదని న్యాయస్థానాలు దోషి ఎవరో నిర్ధారిస్తాయని చెప్పారు. అయినా నిబంధనల ద్వారా పోలీసులను నియంత్రించగలం కానీ, సోషల్ మీడియా, ప్రజలు సంగతేంటి? వారిని నియంత్రించగలమా? అని త్రిసభ్య ధర్మాసనం ప్రశ్నించింది. ప్రస్తుతానికి పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలని పిటిషన్‌దారుడిని కోర్టు కోరింది. పోలీసు బ్రీఫింగ్‌లపై కొత్త నిబంధనవాళికి అనుగుణంగా రాష్ట్రాలు వ్యవహరిస్తున్న తీరును పరిశీలించిన తర్వాత ఏప్రిల్ నాటికి సమగ్రంగా పిటిషన్ దాఖలు చేయాలని కోరింది.

# మూడు దశల్లో ఆలయ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోగల ఆయన నివాసంలో జరిగిన ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, బలరాం నాయక్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...ఇప్పటి వరకు పూర్తయిన భూసేకరణకు అనుగుణంగా ఆలయ అభివృద్ధికి సంబంధించిన పలు డిజైన్లను పరిశీలించారు. ఆలయ సహజత్వానికి భంగం కలగకుండా పూర్తిగా ఆగమశాస్త్రానుసారం పనులు చేపట్టాలని కోరారు. వచ్చే గోదావరి పుష్కరాల నాటికి చేయగలిగిన పనులను ముందుగా గుర్తించాలని, ఆ అంచనాలతో తొలి దశ అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పుష్కరాల ప్రణాళికలకు అనుగుణంగా ఆలయ సమీపంలోని ఘాట్ల నిర్మాణం, అభివృద్ధి ఉండాలంటూ దిశా నిర్దేశం చేశారు. 2027 మార్చి 31 నాటికి తొలిదశ పనులు పూర్తి కావాలని అన్నారు. పుష్కరాలు ముగిసిన అనంతరం మిగతా పనులు పూర్తి చేసేందుకు ఇప్పుడే ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

# నగదు రహిత ఆరోగ్య భద్రత పథకానికి రూ.22 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

జారీ చేసింది. దానికి సంబంధించి ప్రాథమికంగా 22 కోట్ల రూపాయలను 2025-26 బడ్జెట్‌లో కేటాయించింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా ప్రభుత్వ ఆస్పత్రులతో పాటు రాష్ట్ర సర్కారు గుర్తించిన 421 ప్రయివేటు ఆస్పత్రుల్లో 1,998 వ్యాధులకు ఈ పథకం ద్వారా ఉచితంగా చికిత్స పొందొచ్చు. రాష్ట్ర సర్కారు డిజిటల్ హెల్త్ కార్డులను కూడా అందజేయనున్నది.

# ఎమ్మెల్యే శ్రీధర్‌కు అధిష్టానం క్లీన్‌చిట్ ఇచ్చిందా?

## -- జనసేన కార్యక్రమాల్లో పాల్గొనడంపై బాధితురాలు నిలదీత

రైల్వేకోడూరు – సూర్య వాస్తవం

తిరుపతి జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌కు క్లీన్‌చిట్ ఇచ్చారా? అంటూ బాధితురాలు సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు. త్రిసభ్య కమిటీ రిపోర్టు రాకుండా పార్టీ కార్యక్రమాలకు శ్రీధర్ ఎలా హాజరవుతాడు? అంటూ నిలదీశారు. 'ఒక వేళ కమిటీ రిపోర్టు ఇస్తే మాకు చెప్పండి. నాకు ఇంతవరకు న్యాయం జరగలేదు.' అని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వేకోడూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేసే మహిళ ఉద్యోగి.. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పై చేసిన లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసి ఆ కమిటీ నివేదిక వచ్చేంత వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని పవన్ కల్యాణ్ ప్రకటన చేశారు. కానీ ఇటీవల ఎమ్మెల్యే శ్రీధర్ జనసేన పార్టీ కండువా కప్పుకొని గాలివానకు పడిపోయిన అరటి చెట్లను పరిశీలించటం, తదితర కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండడంతో ఆయనకు క్లీన్ చిట్ ఇచ్చారా? అంటూ పలువురు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

# భీతిల్లుతున్న పశ్చిమాసియా

(మొదటి పేజీ తరువాయి)

దాడులు జరిపింది. మరోవైపు హిందూ మహా సముద్రంలోని డియగో గార్సియా ద్వీపంలో ఉన్న అమెరికా-బ్రిటన్ సైనిక స్థావరంపై ఇరాన్ రెండు మధ్యశ్రేణి బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది.

తద్వారా మధ్య పాచ్యానికి ఆవల కూడా దాడులు చేసే సామర్థ్యం తనకు ఉన్నదని టెహ్రాన్ నిరూపించుకుంది. అయితే ఈ క్షిపణులు గురి తప్పాయని తెలిసింది. ఇరాన్‌కు నాలుగు వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న సైనిక స్థావరంపై ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణులలో ఒకటి మధ్యలోనే కూలిపోగా రెండో దానిని అమెరికా యుద్ధ నౌక నుంచి ఎస్ఎం-3 ఇంటర్‌సెప్టర్ అడ్డుకుంది. అయితే అది విజయవంతమైందా లేదా అనేది తెలియరాలేదు. సైనిక స్థావరంపై దాడి జరిగిన మాట నిజమేనని అమెరికా ధృవీకరించింది. ఆసియా, ఆఫ్రికా, మధ్యప్రాచ్యంలో తన వైమానిక, నౌకా కార్యకలాపాల కోసం అమెరికా ఈ స్థావరాన్ని ఉపయోగించుకుంటోంది. ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌పై గతంలో అమెరికా జరిపిన దాడులలో ఈ స్థావరం కీలక పాత్ర పోషించింది. దూర శ్రేణి బాంబర్లను ఈ స్థావరం నుంచి ప్రయోగించవచ్చు. అలాగే జలాంతర్గాములు, నిఘా కార్యకలాపాలు సహా యుద్ధ నౌకల మోహరింపునకు కూడా ఇది ఉపయోగపడుతుంది.

### క్షిపణులు, డ్రోన్లతో హోరెత్తిస్తున్న ఇరాన్ బహిరంగ ప్రదేశాలపైనా దాడులు చేస్తామని హెచ్చరిక

ఇజ్రాయిల్ పైన, పొరుగున ఉన్న గల్ఫ్ అరబ్ దేశాలలోని ఇంధన మౌలిక సదుపాయాల పైన ఇరాన్ దాడులు కొనసాగిస్తోంది. ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లోని ఇంటెలిజెన్స్ ప్రధాన కార్యాలయంపై డ్రోన్ దాడి జరిగిందని రాయిటర్స్ వార్తా సంస్థ తెలిపింది. బాగ్దాద్ పొరుగున ఉన్న నివాస ప్రాంతంపై కూడా డ్రోన్ పడిందని సమాచారం. బాగ్దాద్‌లో ఉన్న అమెరికా సైనిక కాంప్లెక్స్ సమీపంలో జరిగిన డ్రోన్ దాడి కారణంగా పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. ఇరాన్ వైపు నుంచి క్షిపణి దాడులు జరిగే అవకాశం ఉండడంతో ఇజ్రాయిల్ సైన్యం సహాయక బృందాలను వివిధ ప్రాంతాలకు పంపింది. టెల్ అవీవ్ సమీపంలోని బెన్ గురియన్ విమానాశ్రయం వద్ద ఉన్న ఇంధన ట్యాంకులు, రీఫ్యూయలింగ్ జెట్లపై జరిగిన డ్రోన్ దాడుల కారణంగా ఇజ్రాయిల్ సైనిక విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

ఇరాన్ ప్రయోగించిన తొమ్మిది క్షిపణులను అడ్డుకునే క్రమంలో పడిన శకలాలు, క్లస్టర్ ఆయుధాల కారణంగా మధ్య, ఉత్తర ప్రాంతాలలో పెద్ద ఎత్తున నష్టం జరిగిందని ఇజ్రాయిల్ అధికారులు తెలిపారు. 'ట్రూ ప్రామిస్-4' పేరిట జరుపుతున్న ప్రతీకార దాడులలో భాగంగా యాభై ఐదు ప్రదేశాలను లక్ష్యంగా చేసుకున్నామని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) తెలిపింది. సౌదీ అరేబియాలోని అల్-ఖర్జ్, యూఏఈలోని అల్-దఫ్రా, కువైట్‌లోని అలీ అల్-సలేం, కుర్దిస్థాన్‌లలోని ఎర్బిల్ లో ఉన్న అమెరికా సైనిక స్థావరాల పైన, బహ్రైన్‌లోని అమెరికా ఫిఫ్త్ ఫ్లీట్ ప్రధాన కార్యాలయం పైన దాడులు జరిపామని చెప్పింది. కేవలం రెండు గంటల వ్యవధిలోనే తూర్పు ప్రాంతంపై ఇరాన్ ప్రయోగించిన ఇరవై డ్రోన్లను అడ్డుకొని కూల్చేశామని సౌదీ అరేబియా తెలిపింది. ఇరాన్‌కు చెందిన మూడు బాలిస్టిక్ క్షిపణులు, ఎనిమిది డ్రోన్లను అడ్డుకున్నామని యూఏఈ చెప్పింది. భారీ సంఖ్యలో క్షిపణులను నిర్మించే సామర్థ్యం తనకు ఉన్నదని అంటూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న పార్కులు, పర్యాటక ప్రాంతాలు వంటి బహిరంగ ప్రదేశాలపై దాడి చేస్తానని ఇరాన్ హెచ్చరించింది.

### నూతన సంవత్సరం వేళ ఇజ్రాయిల్ దాడులు

అటు ఇజ్రాయిల్ కూడా టెహ్రాన్‌పై పెద్ద ఎత్తున వైమానిక దాడులు జరిపింది. పర్షియన్ నూతన సంవత్సర మైన నౌరజ్‌ను ఇరాన్ ప్రజలు జరుపుకుంటున్న వేళ ఈ దాడులు జరిగాయి. హెజ్బొల్లా లక్ష్యంగా లెబనాన్ రాజధాని బీరుట్‌లో ఇజ్రాయిల్ వైమానిక దాడులు చేసింది. ఇరాన్‌లోని రమ్సార్ నగరంపై అమెరికా- ఇజ్రాయిల్ జరిపిన దాడిలో ఓ ఇల్లు ధ్వంసం కాగా అందులో నివసిస్తున్న దంపతులు, వారి చిన్నారి మరణించారు.

### కాల్పుల విరమణను కోరుకోవడం లేదు : ట్రంప్

ఇరాన్‌తో కాల్పుల విరమణను తాను కోరుకోవడం లేదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. హార్ముజ్ జలసంధి ఏదో ఒక సమయంలో 'తనంతతానుగా' తెరుచుకుంటుందని అంటూ తమ ప్రయత్నంలో చైనా భాగస్వామి అయితే సంతోషిస్తానని వ్యాఖ్యానించారు. మూడు వారాలు గడిచినా యుద్ధం ముగిసే సూచనలు కన్పించకపోవడంతో మధ్యప్రాచ్యానికి అమెరికా మూడు అదనపు యుద్ధ నౌకలను, రెండున్నర వేల మంది ప్రత్యేక సాయుధ దళ సిబ్బందిని పంపుతోంది. ఇదిలావుండగా హార్ముజ్ మీదుగా జపాన్ నౌకలను అనుమతించేందుకు సిద్ధంగా ఉన్నామని ఇరాన్ తెలిపింది. ఈ విషయంపై టోక్యోతో చర్చలు ప్రారంభించామని చెప్పింది.

### ఇంతటితో ఆగం : మొజ్తాబా

ఇజ్రాయిల్-అమెరికాపై దాడులు క్షిపణులు, డ్రోన్లు, టార్పెడోలు, యుద్ధభూమికే పరిమితం కావని ఇరాన్ సుప్రీం నేత అయతొల్లా మొజ్తాబా ఖమేనీ తెలిపారు. ఈద్, నౌరజ్ వేడుకల సందర్భంగా ఆయన ఓ సందేశాన్ని ఇస్తూ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. అంతర్జాతీయ సమాజ దురహంకార ధోరణిని అవిశ్రాంతంగా ప్రతిఘటిస్తున్న దేశ ప్రజానీకానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కాగా ఇస్లామిక్ దేశాలన్నీ ఐక్యంగా ఉండాలని ఈద్ సందర్భంగా ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ పిలుపునిచ్చారు. కాగా నౌరజ్ సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. ఇరాన్ నాయకత్వానికి, ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు.

### దారీతెన్నూ తెలియక..: యుద్ధంపై అయోమయంలో ట్రంప్

ఇరాన్‌పై గత నెల 28న మొదలు పెట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'ని ఎటు వైపు తీసుకుపోవాలో తెలియక అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అయోమయంలో పడిపోయారు. యుద్ధాన్ని ప్రారంభించిన ట్రంప్‌నకు దానిని ఎలా ముగించాలో తెలియడం లేదని గతంలో రిపబ్లికన్, డెమొక్రాట్ ప్రభుత్వాల తరఫున మధ్యప్రాచ్యంలో చర్చలు జరిపిన ఆరన్ డేవిడ్ మిల్లర్ వ్యాఖ్యానించారు. ట్రంప్ తీవ్ర అసహనానికి గురవుతున్నారని ఆయన చెప్పారు.

యుద్ధానికి ఇరాన్ ఎలా స్పందిస్తుందనే విషయంలో ట్రంప్ తప్పుడు అంచనాలు వేసుకున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇరాన్‌పై మొదలు పెట్టిన యుద్ధం ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో అమెరికా ప్రభుత్వం తెలుసుకోలేక పోయిందని, దాని ప్రణాళికలు బెడిసికొట్టాయని గతంలో ఆఫ్ఘనిస్తాన్, తుర్కియేలలో అమెరికా రాయబారిగా పనిచేసిన జాన్ బాస్ అన్నారు. దారీతెన్నూ తెలీక ట్రంప్ ఇబ్బంది పడుతున్నారని వాషింగ్టన్‌లోని గ్లోబల్ సిట్యుయేషన్ రూమ్ అధిపతి బ్రెట్ బ్రుయాన్ చెప్పారు.

### మారిన బ్రిటన్ వైఖరి

ఇరాన్ యుద్ధంపై బ్రిటన్ వైఖరిలో మార్పు వచ్చింది. ఇరాన్ క్షిపణి కేంద్రాలపై దాడులు చేయడానికి తన స్థావరాలను ఉపయోగించుకునేందుకు అమెరికాకు బ్రిటన్ అనుమతి ఇచ్చింది. యుద్ధ తీవ్రతపై శుక్రవారం సమావేశమైన బ్రిటన్ మంత్రులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. కాగా తన స్థావరాలను ఉపయోగించు కోవడానికి అమెరికాను అనుమతించేందుకు బ్రిటన్ ప్రధాని కెయిర్ స్టార్మర్ కొద్ది రోజుల క్రితం నిరాకరించిన విషయం విదితమే. యుద్ధంలో బ్రిటన్ నేరుగా పాలు పంచుకోదని ఆయన స్పష్టం చేశారు. అయితే మధ్యప్రాచ్యంలోని బ్రిటన్ మిత్రదేశాలపై ఇరాన్ దాడులు చేస్తుండడంతో స్టార్మర్ తన వైఖరిని మార్చుకున్నారు.

### ఇరాన్‌లో ఈద్ ప్రార్థనలు

పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా ఇరాన్‌లోని వివిధ ప్రాంతాలలో శనివారం వేలాది మంది ముస్లింలు ఈద్ ప్రార్థనలు జరిపారు. రాజధాని టెహ్రాన్‌లోని ఇమామ్ ఖొమేనీ గ్రాండ్ మసీదు వద్ద పెద్ద ఎత్తున ప్రజలు సమావేశమయ్యారు. అయితే అక్కడ స్థలాభావం కారణంగా మసీదు వెలుపలే ప్రార్థనలు చేశారు. ఒక వైపు దాడులు జరుగుతున్నప్పటికీ ప్రజలు ఏ మాత్రం వెరవకుండా ప్రార్థనలకు హాజరయ్యారు.

### ఇరాన్ చమురు కొనుగోలుపై ఆంక్షలు ఎత్తివేసిన అమెరికా.. ఉత్తిదేనన్న టెహ్రాన్

సముద్రంలో ఉన్న ఇరాన్ చమురు కొనుగోలుపై విధించిన ఆంక్షలను 30 రోజుల పాటు ఎత్తివేస్తున్నామని ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది. చమురు ధరలను నియంత్రించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని తెలి పింది. ఆంక్షల ఎత్తివేత కారణంగా అంతర్జాతీయ మార్కె ట్లకు 140 మిలియన్ బ్యారల్స్ చమురు చేరుతుందని, ఇంధన సరఫరాలపై నెలకొన్న ఒత్తిడి కొంతమేర తగ్గు తుందని వివరించింది. అయితే ఆంక్షల ఎత్తివేత వార్తల ను ఇరాన్ తోసిపుచ్చింది. అందులో నిజం లేదని చెప్పింది.

# శ్రీవారి క్షేత్ర పవిత్రతను కాపాడటమే మా ప్రధాన లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

స్వామివారి దర్శనం కల్పించాలని ఆదేశించారు. ఇది భక్తులపై మానసిక ఒత్తిడిని తగ్గించడమే కాకుండా, దర్శన ప్రక్రియలో పారదర్శకతను పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

### ప్రసాదం నాణ్యతలో రాజీ వద్దు

శ్రీవారి లడ్డూ ప్రసాదం నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని చంద్రబాబు గట్టిగా హెచ్చరించారు. ప్రసాదాల తయారీలో వినియోగించే నెయ్యి, ఇతర ముడి సరుకుల నాణ్యతను పరీక్షించేందుకు ఏర్పాటు చేసిన అత్యాధునిక ల్యాబ్‌ను పటిష్టంగా నిర్వహించాలని, కల్తీకి ఏమాత్రం ఆస్కారం ఇవ్వరాదని స్పష్టం చేశారు. తాను స్వయంగా కొందరు భక్తులను కలిసినప్పుడు వారు ప్రసాదం నాణ్యతపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని, ఆ నమ్మకాన్ని నిరంతరం కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తుచేశారు.

### పేదలకు అండగా సేవలు.. ధర్మప్రచారానికి పెద్దపీట

"పేదల సేవయే భగవంతుని సేవ" అనే స్ఫూర్తితో టీటీడీ నిర్వహిస్తున్న కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. టీటీడీ ఆధ్వర్యంలోని స్విమ్స్, బర్డ్, శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయ వంటి వైద్య సంస్థల ద్వారా అందిస్తున్న సేవలపై ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. అరుదైన వ్యాధులతో బాధపడే పేద రోగుల చికిత్స కోసం ప్రాణదానం ట్రస్ట్ ద్వారా నెలకు అదనంగా రూ.1 కోటి నిధులను సమకూరుస్తున్నట్లు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. దివంగత ఎన్టీఆర్ హయాంలో ప్రారంభమైన అన్నదానం కార్యక్రమాన్ని టీటీడీ పరిధిలోని 57 ఆలయాల్లో విజయవంతంగా నిర్వహిస్తున్నారని, త్వరలోనే మరో 4 ఆలయాల్లో ప్రారంభిస్తామని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ఇతర ప్రధాన దేవాలయాల్లో కూడా అమలు చేసేలా చూడాలని సీఎం సూచించారు.

ధర్మప్రచారంలో భాగంగా టీటీడీ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రూ.750 కోట్ల వ్యయంతో 5,000 నూతన ఆలయాల నిర్మాణ ప్రణాళికను ముఖ్యమంత్రి సమీక్షించారు. అంతేకాకుండా, దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధానిలోనూ తిరుమల శ్రీవారి ఆలయం తరహాలో ఆలయాలు నిర్మించే ప్రతిపాదనలపై దృష్టి సారించాలని ఆదేశించారు.

### శ్రీవారి సేవకుల సేవలను వినియోగించుకోవాలి

తిరుమల కొండపై శ్రీవారి సేవకుల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు 17.12 లక్షల మంది సేవకులు తమ సేవలను అందించారని, సాధారణ రోజుల్లో 3000 మంది, రద్దీ రోజుల్లో 4000 మంది వరకు సేవకులు భక్తులకు సేవలందిస్తున్నారని అధికారులు సీఎంకు వివరించారు. అన్నదానం, క్యూలైన్ల నిర్వహణ వంటి కీలక విభాగాల్లో వారి సేవలను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలని సీఎం సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, పలువురు ప్రజాప్రతినిధులు, టీటీడీ ఉన్నతాధికారులు, తిరుపతి జిల్లా కలెక్టర్, ఎస్పీ తదితరులు పాల్గొన్నారు.




# గ్లోబల్ డెస్టినేషన్‌గా ఉత్తరాంధ్ర

## -- కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

విశాఖపట్నం – సూర్య వాస్తవం

ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతంగా ఉన్న ఉత్తరాంధ్ర నేడు తన బలహీనతలను బలంగా మార్చుకుంటూ అంతర్జాతీయ స్థాయి పర్యాటక, పారిశ్రామిక కేంద్రంగా రూపాంతరం చెందుతోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. శనివారం విశాఖలోని నోవాటెల్ హోటల్‌లో సిఐఐ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర ప్రదేశ్' కాన్ఫరెన్స్‌లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతి 50 రోజులకు ఒక కొత్త విమానాశ్రయాన్ని ప్రారంభించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. సాధారణ ప్రజలకు విమాన ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యమని, ప్రయాణికులకు సౌకర్యాలు పెంచుతూ పెంపుడు జంతువులు, సంగీత పరికరాల రవాణాకు కూడా అనుమతులు కల్పించామని వివరించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, మూలపేట పోర్టు, మిట్టల్ స్టీల్‌ప్లాంట్ వంటి కీలక ప్రాజెక్టులు ఉత్తరాంధ్ర ఆర్థిక స్థితిగతులను మార్చబోతున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు ఉపాధి అవకాశాలను పెంచడంతో పాటు, దేశీయ, విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తాయని అన్నారు. మొత్తంగా సమన్విత అభివృద్ధి, యువశక్తి వినియోగం, భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులు, కేంద్ర సహకారంతో ఉత్తరాంధ్ర త్వరలోనే అంతర్జాతీయ గుర్తింపు పొందే గ్లోబల్ డెస్టినేషన్‌గా అవతరించనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో యువతకు పెద్దపీట వేయడం విశేషమని, 80 మందికిపైగా యువ ఎమ్మెల్యేలు ఉండటం అభివృద్ధికి దోహదపడే అంశమని అభిప్రాయపడ్డారు. యువతలో ఉన్న సృజనాత్మకత, నూతన ఆలోచనలు రాష్ట్ర ప్రగతికి కీలకమని పేర్కొన్నారు. విమానయాన రంగంలో దేశవ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సిఐఐ ప్రతినిధులు మురళీకృష్ణ, మహేష్ కోలి పాల్గొన్నారు.

## సంపాదకీయం

# తెలుగు రాష్ట్రాల మధ్య ఫిలిం అవార్డ్స్






ఉగాది నాడు... తెలంగాణ చిత్ర పరిశ్రమ అవార్డుల వేడుక 'గద్దర్ అవార్డ్స్' కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. సీఎం, డిప్యూటీ సీఎం సమక్షంలో జరిగిన ఈ వేడుకకు చిత్ర పరిశ్రమకు చెందిన అతిరధులంతా వచ్చారు. 2025 సంవత్సరం ఉత్తమ చిత్రాలు, నటుల అవార్డులతో పాటు మెగాస్టార్ చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ అవార్డ్ ప్రదానం చేశారు.


ఈ అవార్డుల ప్రదానోత్సంలో చిరంజీవి చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. సందర్భమో.. అసందర్భమో తెలీదంటూనే ఆయన చేసిన వ్యాఖ్యలు కాస్త కాక రేపాయి. " తెలంగాణలో చిత్ర పరిశ్రమను బాగా గుర్తిస్తున్నారు.. పక్క రాష్ట్రమైనటువంటి మరో తెలుగురాష్ట్రం కళాకారుల పట్ల, సినిమాల పట్ల వారిని ఉత్సాహ పరిచే విధానంలో కొంచం వెనుకంజలో ఉందని భావిస్తున్నాను. సినిమా వాళ్లకి దగ్గరగా ఉండే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గారు దీనిని ఇన్స్పిరేషన్‌గా తీసుకుని మరింత ప్రోత్సహిస్తే కనుక బాగుంటుంది." అంటున్నారు. దీనిపై వెంటనే రియాక్షన్ వచ్చింది. చిరంజీవి స్థాయి వ్యక్తి.. పక్క రాష్ట్రంలో అవార్డుల ఇస్తున్న వేదికపై మాట్లాడటంతో అంతా దీని గురించి మాట్లాడటం మొదలుపెట్టారు. చిరంజీవి వ్యాఖ్యలే ఏపీకి కొంచం ఇబ్బందికరంగా మారితే.. మరో నటుడు ఆర్.నారాయణమూర్తి "చంద్రబాబు గారూ..తెలుగు చలన చిత్ర పరిశ్రమ ఉనికిని గుర్తించండి.. మీరు కూడా నంది అవార్డులు ఇవ్వండి" అంటూ ఆవేశంగా మాట్లాడారు. ఇద్దరు ముఖ్యమైన నేతలు ఓ రాష్ట్రంలోని అవార్డుల వేదికపై నుంచి మరో రాష్ట్రం గురించి మాట్లాడటం ఆంధ్రప్రదేశ్‌ను ఇరుకున పెట్టినట్లైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు కొంచం ప్రో యాక్టివ్‌గానే ఉండే వ్యక్తి. ఆయనకు సినిమా వాళ్లతో ఉన్న సన్నిహిత సంబంధాలు కూడా అందరికీ తెలిసిందే. ఇప్పుడు చిరంజీవి బహిరంగంగా ఇలాంటి కామెంట్ చేయడంతో ఏపీ సినిమాటోగ్రఫీ మంత్రిత్వశాఖ స్పందిస్తుందా లేదా అన్నది చూడాలి. చంద్రబాబు నేరుగా రియాక్ట్ కాకపోయినా ఆ శాఖ నుంచి స్పందన వస్తుందేమో అని సినిమా ఇండస్ట్రీ చూస్తోంది. తెలుగు సినిమా రంగంలో స్టార్ హీరోగా ఉన్న పవన్ కల్యాణ్ ఏపీలో ఉపముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇప్పుడు వ్యాఖ్యలు చేసిన మెగాస్టార్‌కు ఆయన సోదరుడే. అప్పట్లో ఇండస్ట్రీ విషయంలో ఉన్న గ్యాప్‌ను సరిచేయడానికి పవన్ కల్యాణ్ కూడా ప్రయత్నాలు చేశారు. చిరంజీవి వ్యాఖ్యలపై ఎవరూ అధికారికంగా రెస్పాండ్ అవ్వకపోయినా .. తెలుగుదేశంకు అనుకూలంగా ఉండే సోషల్ మీడియా అకౌంట్లలో చిరంజీవి వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం అవుతోంది. వాళ్లు లేవనెత్తుతున్న పాయింట్లు ఏంటంటే.. ఆంధ్రప్రదేశ్‌కు చెందినటువంటి చిరంజీవి పక్క రాష్ట్రం అంటూ కామెంట్లు చేయడం ఏంటి.. ఆయన ఆంధ్రా వ్యక్తి కాదా అన్న ప్రశ్న వస్తోంది. ఒక రాష్ట్రానికి చెందిన అవార్డుల కార్యక్రమంలో వేరే రాష్ట్రాన్ని బహిరంగంగా అదే వేదికపై పాయింట్ అవుట్ చేయడం సభా మర్యాదేనా..?

చిరంజీవి కేవలం నటుడే కాదు. ఆయనకు ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు కూడా ఉన్నాయి. ఏపీ ఇండస్ట్రీ అభివృద్ధికి చిరంజీవి ఏమైనా కృషి చేశారా.. లేదా తన

ఫౌండేషన్ ద్వారా ఏమైనా కార్యక్రమాలు చేశారా అని ప్రశ్నిస్తున్నారు.

వైజాగ్‌లో స్టూడియో ఏర్పాటు చేయడం తన డ్రీమ్ అని చిరంజీవి ప్రకటించారు. మరి దానికోసం ఏమైనా ప్రయత్నాలు చేస్తున్నారా..? ఆయనకు ఏపీ ప్రభుత్వం ఏమైనా సహకరించడం లేదా..?తెలుగు సినిమా ఇండస్ట్రీ అంటే అది హైదరాబాద్ కే సంబంధించినదిగా ఇండస్ట్రీ పెద్దలు వ్యవహరిస్తున్నారు. వాళ్లు ఆంధ్రాలో కనీసం సినిమా కార్యక్రమమైనా చేస్తున్నారా అని నిలదీశారు. కిందటి ప్రభుత్వం లాగా ఏపీలో సినిమా టికెట్ల రేట్లు పెంపు విషయంలో ఎలాంటి అభ్యంతరాలు పెట్టలేదు. ఇండస్ట్రీ నుంచి అడిగిన వెంటనే అన్ని సినిమాలకు రేట్లు పెంచతూ జీవోలు వచ్చాయి. తెలంగాణలో కొన్ని సినిమాలకు టికెట్లు రేట్లు పెంచకుండా ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినా సరే తెలంగాణతో సమానంగా ఇండస్ట్రీకి మేలు చేయడంలో ఏపీ వెనుకబడిందని చిరంజీవి వ్యాఖ్యానించడాన్ని వాళ్లు తప్పు పడుతున్నారు. సినిమా ఇండస్ట్రీ వాళ్లపై ఆగ్రహానికి మరో కారణం.. ఏపీలో టీడీపీ అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావొస్తున్నా ఇండస్ట్రీ నుంచి అధికారికంగా ఎవరూ ఇంతవరకూ సీఎం ను కలవలేదు. సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఓసారి మీటింగ్‌కు ప్రయత్నించారు. అప్పట్లో కొంతమంది పవన్‌కల్యాణ్‌ను కలిశారు. ఆ తర్వాత సీఎంతో మీటింగ్‌కు కిందటేడాది జూన్‌లో ప్రయత్నాలు జరిగాయి. అయితే హైదరాబాద్‌లో వీరిని కలిసేవిధంగా ఓ ఆదివారం చంద్రబాబు టైమ్ ఇచ్చారు. కానీ కొంతమంది షూటింగ్‌లు ఉన్నాయని రాలేకపోవడంతో ఆ మీటింగ్ జరగలేదు. ఈ విషయాన్ని తెలంగాణ ఈఆఅ చైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు స్వయంగా చెప్పారు. ఇప్పుడు టీడీపీ అనుకూల సోషల్ మీడియా ఆ వీడియోలను వైరల్ చేస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2016 లో మూడేళ్లకు నంది అవార్డులు ప్రకటించారు. అయితే ఈ అవార్డుల ఎంపికపై విమర్శలు చెలరేగాయి. అవార్డుల ఎంపిక సక్రమంగా లేదంటూ అప్పటి వైఎస్సార్సీపీ నేత, నటుడు పోసాని కృష్ణమురళి వంటి వారు బహిరంగంగా వ్యాఖ్యలు చేశారు. అవార్డుల ప్రకటన అయితే జరిగింది కానీ.. వాటిని నేరుగా నటులకు అందజేయలేదు. ఉమ్మడి రాష్ట్రంలో సాధారణంగా ప్రతీ ఏడాది ఉగాది నాడు నంది అవార్డులను ప్రదానం జరుగుతుంది. ఒకవేళ ఓ సంవత్సరం ఇవ్వకపోయినా రెండు-మూ?డేళ్లకు ఓసారి అయినా ఇచ్చేవాళ్లు.. కానీ ఇంతవరకూ ఏపీ విభజన తర్వాత ఒక్కసారి కూడా నంది అవార్డుల ప్రదానోత్సవం జరగలేదు. కారణాలు ఏవైనా కానీ.. ఏపీలో కార్యక్రమం జరగకపోవడం ఓ లోటే. ఈ గ్యాప్‌ను సరిదిద్దడానికి ప్రయత్నాలు జరగాలి.

# ఆస్తుల లొల్లికి ఫుల్ స్టాప్‌ఫా. ....కామానా


Clarification:

2009లో వైఎస్ రాజశేఖర రెడ్డి గారి మరణం వరకున్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులే ( combined fami assets). ఆస్తుల పంపకం ఎప్పుడు జరగ లేదు. అన్ని ఆస్తులను నలుగురు మనుమలుకు సమానంగా పంచాలని వైఎస్సార్ ఉద్దేశ్యం. ఇది ఆయన ఆదేశం కూడా. దగ్గర వాళ్ళందరికీ తెలిసిన వాస్తవమిది.

దేవుని సాక్షిగా నేను రాసినవన్నీ వాస్తవాలు మాత్రమే.




**విజయవాడ -సూర్య వాస్తవం:**
దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో ఆస్తుల చిచ్చు మరోసారి బహిర్గతమైంది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన సోదరి షర్మిల, తల్లి విజయమ్మలపై నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్‌లో వేసిన పిటిషన్‌కు కౌంటర్‌గా విజయమ్మ శుక్రవారం ఒక కీలక అఫిడవిట్‌ను దాఖలు చేశారు. " వైఎస్సార్ బ్రతికున్నంత వరకు ఆస్తుల పంపకం జరగలేదు.. ఉన్నవన్నీ ఉమ్మడి కుటుంబ ఆస్తులే అని ఆమె ఈ అఫిడవిట్ ద్వారా స్పష్టం చేశారు. విజయమ్మ తన అఫిడవిట్‌లో జగన్ వాదనలను పూర్తిగా తప్పుపట్టారు. 2009లో వైఎస్సార్ మరణించే వరకు ఉన్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులే . ఆస్తుల పంపకం ఎప్పుడూ అధికారికంగా జరగలేదన్నారు. తన మనవలు, మనవరాళ్లు నలుగురికి ఆస్తులను సమానంగా పంచాలన్నదే వైఎస్సార్ ఉద్దేశ్యం, ఆజ్ఞ అని ఆమె అఫిడవిట్‌లో పేర్కొన్నారు. సరస్వతి సిమెంట్స్ షేర్లతో పాటు, ఎంఓయూ లో లేని బెంగళూరులోని యలహంక ఇల్లు కూడా షర్మిలదేనని, అది వైఎస్సార్ ఆజ్ఞ అని తెలిపారు. జగన్ తన మేనల్లుడు, మేనకోడలికి అంటే షర్మిల పిల్లలకు అన్యాయం చేశాడని, ఇప్పటికైనా వారికి న్యాయం చేస్తాడని తల్లిగా ఆశిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఈ అఫిడవిట్‌ను వైఎస్ విజయమ్మ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్ లో సమర్పించారు. సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ షేర్ల బదిలీకి సంబంధించి జగన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఆమె ఈ వివరణ ఇచ్చారు. ఈ పత్రాన్ని నోటరీ చేయించి, అధికారికంగా ట్రిబ్యూనల్‌కు అందజేశారు.షర్మిల ఆస్తుల కోసం పాకులాడుతోందంటూ జరుగుతున్న ప్రచారాన్ని విజయమ్మ తీవ్రంగా ఖండించారు. షర్మిల వద్ద ఉన్న ఆస్తులు జగన్ ఇచ్చినవి కావు, అవి ఆమెకు రావాల్సిన వాటా మాత్రమే అని స్పష్టం చేశారు. అలాగే తనను బినామీగా చిత్రీకరించవద్దని, దేవుడి సాక్షిగా తాను చెబుతున్నవన్నీ వాస్తవాలేనని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అసత్య ప్రచారాలను మానుకోవాలని మీడియాను వేడుకున్నారు.


గతంలో వైఎస్ జగన్, షర్మిల మధ్య జరిగిన ఎంఓయూ ప్రకారం కొన్ని ఆస్తులను బహుమతిగా ఇస్తానని జగన్ పేర్కొన్నారు. వైఎస్ ఫ్యామిలీ ఆస్తులపై ఇంటాబయటా పెద్ద రచ్చ జరుగుతోంది. పలువురు వైసీపీ నేతలు ఈ అంశంపై ప్రెస్ మీట్లు పెట్టి షర్మిలపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో విజయమ్మ అఫిడవిట్ ద్వారా ఆస్తులపై వివరణ ఇచ్చేందుకు ప్రయత్నించారు. ఇందులో అనేక కీలక అంశాలను ప్రస్తావించారు. వైఎస్సార్ మరణించే వరకు ఉన్న ఆస్తులన్నీ ఉమ్మడి కుటుంబ ఆస్తులే అని స్పష్టం చేశారు. ఆస్తుల పంపకం ఇప్పటివరకు అసలు జరగలేదని ఆమె కుండబద్దలు కొట్టారు. జగన్ ఎంవోయూరాసింది కూడా షర్మిల హక్కును గుర్తించేనని, అది ఏమాత్రం దానం కాదని ఆమె స్పష్టం చేశారు.వైసీపీ నేతలు మీడియాలో చేస్తున్న ప్రచారాన్ని విజయమ్మ గోబెల్స్ ప్రచారంగా అభివర్ణించారు. షర్మిలకు జగన్ వేల కోట్లు ఇచ్చారని ప్రచారం చేయడంపై ఆమె తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇప్పటి వరకు ఇచ్చిన డబ్బు ఆస్తి పంపకం కాదని, వ్యాపార లాభాల నుంచి ఇచ్చిన డివిడెండ్ మాత్రమేనని ఆమె క్లారిటీ ఇచ్చారు."నిజం ఏమిటో నా దేవుడికి, నా కొడుక్కి తెలుసు" అని అనడం ద్వారా విజయమ్మ ఒక తల్లిగా జగన్ మనస్సాక్షిని తట్టిలేపే ప్రయత్నం చేశారు. తన మేనల్లుడికి, మేనకోడలికి (షర్మిల పిల్లలకు) జగన్ అన్యాయం చేస్తున్నాడని ఆవేదన చెందారు. సరస్వతి సిమెంట్స్‌తో పాటు బెంగళూరులోని యలహంక ప్యాలెస్ కూడా షర్మిలదేనని ఆమె తేల్చి చెప్పారు.రాజకీయ ప్రయోజనాల కోసం తన కుటుంబాన్ని వాడుకోవద్దని ఆమె మీడియాను కోరారు. అసత్యాలు ప్రచారం చేస్తున్న వారెవరైనా సరే, దేవుడి న్యాయమే అంతిమమని ఆమె పేర్కొనడం ద్వారా నైతిక పైచేయి సాధించే ప్రయత్నం చేశారుఈ అఫిడవిట్ ద్వారా విజయమ్మ ఒక ముఖ్యమైన సాక్షిగా మారారు. రేపు కోర్టులో ఆస్తుల వివాదం నడిచినప్పుడు, వైఎస్సార్ బతికున్నప్పుడు ఉన్నవన్నీ కుటుంబ ఆస్తులేనని ఆమె చెప్పిన మాటలు జగన్‌కు ప్రతికూలంగా మారే అవకాశం ఉంది.

షర్మిల ఒంటరిగా పోరాడుతుందనే భావన కలగకుండా, కుటుంబ పెద్దగా విజయమ్మ ఆమె పక్షాన నిలిచారు. వైఎస్సార్ ఆశయం ప్రకారం నలుగురు మనవలకు సమాన వాటా దక్కాలనే పాయింట్‌ను ఆమె బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు."దేవుని సాక్షిగా నేను రాసినవన్నీ వాస్తవాలే" అని ముగించడం ద్వారా విజయమ్మ ఈ వివాదానికి అత్యున్నత ప్రాధాన్యతను ఇచ్చారు. అధికార బలంతోనో, అబద్ధపు ప్రచారాలతోనో గెలవాలని చూసేవారికి ఆమె పరోక్షంగా చురకలు అంటించారు. వైఎస్ కుటుంబంలో ఆర్థిక చిచ్చు ఇప్పట్లో తగ్గేలా లేదు. వైయస్ కుటుంబ ఆస్తుల వివాదంలో తల్లి విజయమ్మ తాజాగా వేసిన అఫిడవిట్ ఏపీ రాజకీయాల్లో సంచలనంగా మారుతుంది. తన సొంత కుమారుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి.. తన మనవలైన షర్మిల పిల్లలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాడంటూ ఆమె నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ లో ఆఫిడవిట్ దాఖలు చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి బతికున్నంతవరకు ఆస్తుల పంపకం జరగలేదని.. ఉన్నవన్నీ ఉమ్మడి కుటుంబ ఆస్తులేనని ఆమె తేల్చి చెప్పారు. తన నలుగురు మనవలు, మనవరాళ్లకు ఆస్తులను సమానంగా పంచాలన్నదే రాజశేఖర్ రెడ్డి ఆఖరి కోరికగా, ఆజ్ఞగా ఆమె గుర్తు చేశారు. కొంతకాలంగా వైఎస్ కుటుంబంలో ఆస్తి వివాదం జరుగుతున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా సరస్వతి సిమెంట్స్ షేర్లతో పాటు ఇతర ఆస్తుల విషయంలో వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో విజయమ్మ తన కుమార్తె షర్మిలకు అండగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలోనే జగన్మోహన్ రెడ్డి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ను ఆశ్రయించారు. తన తల్లి షేర్ ను చెల్లెలు షర్మిల దక్కించుకోవడంపై పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గత కొద్దిరోజులుగా వాదనలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో విజయమ్మ అఫీడవిట్ దాఖలు చేశారు. జగన్ తన మేనల్లుడు, మేనకోడలికి దక్కాల్సిన వాటాలు ఇవ్వకుండా మోసం చేయడం పై విజయమ్మ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సరస్వతి సిమెంట్స్ షేర్లతో పాటు యలహంక ఇల్లు కూడా షర్మిల దేనని.. ఇది వైయస్సార్ స్వయంగా ఇచ్చిన ఆదేశమని ఆమె స్పష్టం చేశారు. కేవలం రాజకీయ కారణాలతో లేదా ఇతర విభేదాలతో తన చెల్లెలి పిల్లలకు రావాల్సిన ఆస్తులను జగన్ అడ్డుకోవడం ధర్మం కాదని ఆమె ఆ ప్రత్యేక న్యాయస్థానానికి పేర్కొన్నారు. షర్మిల అడుగుతోంది కేవలం తన పిల్లల భవిష్యత్తు కోసం ఆమెకు రావాల్సిన రాజ్యాంగబద్ధమైన వాటాయే తప్పు.. జగన్ ఇచ్చే బహుమతి కాదని కూడా తేల్చి చెప్పారు.జగన్ తన తల్లి మాటలను మన్నించి తన సోదరికి న్యాయం చేస్తారా? లేక ఈ వివాదం రాజకీయ రచ్చగా మారుతుందా?

అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. అయితే, రాజకీయ కారణాలు, ఇతర విభేదాల వల్ల ఆ ఒప్పందాన్ని రద్దు చేస్తున్నట్లు జగన్ ఎన్‌సీఎల్‌టీని ఆశ్రయించగా, అది తన హక్కు అని షర్మిల వాదిస్తున్నారు. ఇప్పుడు విజయమ్మ నేరుగా రంగంలోకి దిగి షర్మిల వైపు నిలబడటంతో ఈ వివాదం కొత్త మలుపు తిరిగింది.

# వార్నింగ్ లతో సరి...





**విజయవాడ -సూర్య వాస్తవం:**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో టీడీపీ వ్యవహార శైలి పై ఇటీవల చర్చలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా పార్టీ నేతల ప్రవర్తనపై ఆరోపణలు వస్తున్నప్పటికీ, వాటిపై కఠిన చర్యలు తీసుకోవడంలో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మృదువైన వైఖరిని అవలంబిస్తున్నారన్న అభిప్రాయం వ్యక్త మవుతోంది. నాయకులు దారి తప్పుతున్నారని సమీక్షలు నిర్వ హించడం, వారిని హెచ్చరించడం వరకే పరిమిత మవుతున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇటీవల ఏలూరు ( ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ వ్యవహారం ఈ చర్చకు మరింత బలం చేకూర్చింది. ఇప్పటికే 2024లో డ్రగ్స్ కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న ఆయనపై మరోసారి అదే విధమైన ఆరోపణలు రావడం పార్టీకి ఇబ్బందికర పరిస్థితిని తీసుకొచ్చింది. గతంలో కూడా ఈ విషయంపై సీరియస్‌గా స్పందించినట్టు ప్రకటిం చినప్పటికీ, వాస్తవానికి కఠిన చర్యలు తీసుకోకపోవడం ఇప్పుడు విమర్శలకు దారితీస్తోంది. చంద్రబాబు పాలనలో విజన్, అభివృద్ధి, పారదర్శకత వంటి అంశాలు ప్రాధాన్యం పొందుతున్నప్పటికీ, పార్టీ అంతర్గత వ్యవహారాల్లో మాత్రం క్రమశిక్షణ లోపిస్తున్నదన్న అభిప్రాయం వినిపిస్తోంది. ముఖ్యంగా ఎమ్మెల్యేలు ఎంపీలు మధ్య విభేదాలు బయటపడటం, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయి. క్షేత్రస్థాయిలో కూడా నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం కార్యకర్తల్లో అసంతృప్తిని పెంచుతోంది.ఈ పరిస్థితుల్లో కనీసం ఒక నాయకుడిపై అయినా కఠిన చర్యలు తీసుకుని ఉదాహరణ చూపించాల్సిన అవసరం ఉందని పార్టీ సీనియర్లు భావిస్తున్నారు. కానీ ప్రతి సారి "హెచ్చరించాం" అనే ప్రకటనలతో సరిపెట్టుకోవడం సమస్యను మరింత పెంచుతోందని అంటున్నారు. ఈ విధానం వల్ల నాయకులు తమ ప్రవర్తనను మార్చుకోవాలనే ఒత్తిడి అనుభ వించడంలేదని కూడా అభిప్రాయపడుతున్నారు. ఇదే సమయంలో ప్రతిపక్షం వైసీపీ పై దాడి చేయాల్సిన పరిస్థితుల్లో, తమ పార్టీ లోపాలే ముందుకు రావడం టీడీపీకి ఇబ్బందిగా మారుతోంది. ఒకవైపు ప్రభుత్వ పనితీరు గురించి చెప్పుకోవాల్సిన సమయంలో, మరోవైపు నాయకుల వివాదాలు చర్చకు రావడం వల్ల పార్టీ ఇమేజ్‌పై ప్రభావం పడుతోంది.సీనియర్ నాయకులు సూచిస్తున్నది ఏమిటంటే, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై స్పష్టమైన చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే క్రమశిక్షణను పునరుద్ధరించవచ్చుని. సంఘటనలు జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, ముందుగానే నియంత్రణ చర్యలు తీసుకోవాలని వారు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి చూస్తే, టీడీపీకి ప్రస్తుతం ఉన్న సవాలు కేవలం రాజకీయ ప్రత్యర్థులతో మాత్రమే కాదు, పార్టీ అంతర్గత వ్యవహారాలను సరిచేసుకోవడంలో కూడా ఉంది. ఈ పరిస్థితుల్లో నాయకత్వం తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో పార్టీ దిశను నిర్ణయించే అవకాశముంది.

## దళితులపై దాడులు నిర్వహించిన వారిని కఠినంగా శిక్షించాలి

**- దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్**




**పులివెందుల - సూర్య వాస్తవం:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం కుందాలపల్లి గ్రామంలో దళితులపై అమానుష ఘటనపై దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోల ప్రసాద్ తీవ్రంగా మండి పడ్డారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ దళితులను బయట తిరగనివ్వకుండా దళితులపై దాడి చేసే వారిని వెంటనే పోలీసులు అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేయాలని ఆయన అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రవేశపెట్టిన రాజ్యాంగం ఎక్కడ అమలవుతుందని దళితులపై ఇంకా దాడులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. దేశంలో ఏ వ్యక్తి అయినా రోడ్లపై స్వేచ్ఛగా తిరిగే హక్కు మనకు రాజ్యాంగం కల్పించిందన్నారు. అలాంటిది కుందా లపల్లి గ్రామంలో దళితులను రోడ్లమీద తిరగనివ్వకుండా చేయడం దారుణమని ఆయన అన్నారు. ప్రభుత్వం ఈ ఘటనపై స్పందించి దళితుల పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారికి తగిన శిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులపై జరుగుతున్న దాడులను వెంటనే ఖండించి దళితులకు రక్షణ కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



**సింహాద్రిపురం - సూర్య వాస్తవం:** సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారాన్ని పురస్కరించుకొని వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం ,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రి మండిపల్లి కుమారుడు నిశ్చల్ నాగిరెడ్డి




**రాయచోటి-సూర్య వాస్తవం:** పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాయచోటి పట్టణంలోని ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుమారుడు, యువ నాయకుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి మైనారిటీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరలతో కలసి ప్రార్థనలు నిర్వహించి, వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పవిత్ర పర్వదినం సమాజంలో శాంతి, సౌహార్ధత, ఐక్యతను మరింత బలోపేతం చేయాలని ఆయన ఆకాంక్షించారు.అలాగే అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో, స్నేహభావంతో కలిసి జీవించాలనే సందేశాన్ని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మైనారిటీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకుడు బోనమల ఖాదర్ వలీ, అజ్మత్ ఖాన్, మహబూబ్ వలీ, పి.ఇర్షాద్ ఖాన్ మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## లయోలా కాలేజీలో ఆధునిక సదుపాయాల ప్రారంభం

**- ఆంధ్ర జీసస్ ప్రావిన్స్ ప్రావెన్సియల్ ఫాదర్ ఆర్ జాన్**

**పులివెందుల -సూర్య వాస్తవం:** పులివెందులలోని సుప్రసిద్ధ విద్యా సంస్థ అయినటువంటి లయోలా కాలేజీలో ఆధునిక సదుపాయాలతో కూడిన లేబరేటరీ యూనిట్ ప్రారంభోత్సవం అభినందనీయమని ఆంధ్ర జీసస్ ప్రావిన్స్ ప్రొవెన్సియల్ ఆర్ జాన్, ఎస్ జె పేర్కొన్నారు. శుక్రవారం పులివెందుల లయోలా కళాశాల యాజమాన్యం ఆహ్వానం మేరకు ఆయన లయోలా కాలేజీని సందర్శించి నూతనంగా ఏర్పాటుచేసిన క్వాంటం ఆధునిక టెక్నాలజీ ల్యాబ్ ను, మ్యూజియంను అదవిధంగా మ్యూజియంలో, కళాశాల ప్రాంగణం నందు పరిసర ప్రాంతాల నుండి సేకరించిన అరుదైన చారిత్రక వస్తువులను మరియు 42 వేల పుస్తకాలతో ఏర్పాటు చేసినటువంటి గ్రంథాలయాన్ని మరియు బాలురు మరియు బాలికల కోసం పరిశుభ్రంగా పునరుద్ధరించిన రెస్ట్ రూమ్ సదుపాయాలను పరిశీలించి ఆయా సదుపాయాల ఏర్పాట్లకు సహకరించిన వ్యక్తులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయోలా కాలేజ్ విద్యా విలువలు సమగ్ర అభివృద్ధి మరియు ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనపై కళాశాల యాజమాన్యం చేస్తున్నటువంటి కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జోజి రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రమణారెడ్డి, కంప్యూటర్ విభాగాధిపతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## అడవులు, చెట్లు లేకుంటే మానవజాతి మనుగడే లేదు

- అశోకుడు మొక్కలు నాటెను - జగన్ రెడ్డి చెట్లు నరికెను
- ప్రభుత్వాలకు మొక్కలు నాటడంలో ఉన్న శ్రద్ధ పరిరక్షించడంలో లేదు
- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె - సూర్య వాస్తవం:** ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా వేంపల్లి నారాయణ విద్యాసంస్థల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు, విద్యాసంస్థ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లా డుతూ అడవుల, చెట్ల ప్రాముఖ్యతను ప్రజలకు అర్థమయ్యే విధంగా చెప్పడం కోసం ఐక్యరాజ్యసమితికి చెందిన యునెస్కో సంస్థ మార్చి 21 ని ప్రపంచ అటవీ దినోత్సవంగా ప్రకటించడం జరిగిందని, 2013 నుంచి ఈరోజు ను ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ అటవీ దినోత్సవంగా జరుపుకు ంటున్నామన్నారు. అడవులు,చెట్లు లేకపోతే మానవజాతి మనుగడే లేదన్నారు.చెట్లు మనిషికి అవసరమైన ప్రాణవాయువును ఉత్పత్తి చేస్తాయి.అదే సమయంలో మానవులు వదిలే బొగ్గు పులుసు వాయువును గ్రహిస్తాయి. చెట్లు ఉత్పత్తి చేసే ఆక్సిజన్ ఓజోన్ పొరగా ఏర్పడి సూర్యరశ్మిలో ఉన్న నీల లోహిత కిరణాల నుండి మనిషిని కాపాడుతాయి. అడవులు మానవునికి కాయలు, పండ్లు, విత్తనాలు కలప, వెదురు,బంక, పూలు ఔషధాలు ఇస్తాయి. అడవులు వణ్యప్రాణులకు నిలయాలు. గ్రామీణులకు జీవనాధారం.భారతీయ నాగరికత అంతా అడవుల్లోనే పుట్టింది.ఋషులు,మునులు అడవుల్లో తపస్సు చేసి జ్ఞానాన్ని సమపాధించి భవిష్యత్ తరాలకు అందించారు.త్రేతా యుగములో సీతారామ లక్ష్మణాలు 14 ఏళ్ళు, ద్వాపర యుగంలో పాండవులు 12 ఏళ్లు అడవుల్లో నివసించారు. భారతదేశం అనే పేరు వచ్చేటందుకు కారకుడైన దుష్యంత శకుంతల కుమారుడు భరతుడు కన్వ మహర్షి ఆశ్రమంలో చెట్ల మధ్య పెరిగాడు. మొత్తం భూభాగంలో 33 శాతం అడవులు ఉండాలి. కానీ మనదేశంలో కేవలం 19 శాతం మాత్రమే అడవులు ఉన్నాయి. కాబట్టి అడవుల విస్తీర్ణాన్ని పెంచా ల్సిన అవసరం ఎంతైనా ఉంది. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో ఉన్న చెట్లను కాపాడుకోవడం అంతకంటే ముఖ్యం. దురదృష్టవశాత్తు ప్రభుత్వాలకు మొక్కలు నాటడంలో ఉన్న శ్రద్ధ కాపాడుకోవడంలో ఉండడం లేదు. అశోకుడు మొక్కలు నాటెను - జగన్ రెడ్డి చెట్లను నరికెను అన్న రీతిలో వైకాపా పాలన సాగింది. భద్రతా కారణాలు చూపి గతంలో జగన్ పర్యటన సందర్భంగా అధికారులు చెట్లను నరికే వారు. ఇది చాలా శోచనీయం.ఇప్పటికైనా అటు ప్రభుత్వాలు ఇటు ప్రజలు చెట్ల ప్రాముఖ్యతను గుర్తించి అడవులను కాపాడాలని, మొక్కలు నాటి వాటిని పెంచి పరిరక్షించాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల కరస్పాండెంట్ కొట్టె నారాయణరెడ్డి, విద్యా సంస్థల సిబ్బంది, విద్యార్థులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి ఉత్తన్న బండారు వెంకటేశు, ఐచర్ రమణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.




### కవులు కారణజన్ములు, కవితలు సామాజిక చైతన్య దీపికలు

కవులు కారణజన్ములని, కవితలు సామాజిక చైతన్య దీపికలని తులసి రెడ్డి కొనియాడారు. శనివారం ప్రపంచ కవితా దినోత్సవాన్ని కాంగ్రెస్ నాయకులు వేంపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ కవిత్వం ద్వారా భావోద్వేగాలను వ్యక్త పరచడం, సాహిత్యాన్ని ప్రోత్సహించడం,కవుల ప్రతిభను వెలుగులోకి తీసుకురావడం అనబడే లక్ష్యాలతో ఐక్యరాజ్యసమితికి చెందిన యునెస్కో మార్చి 21 ప్రపంచ కవితా దినోత్సవంగా ప్రకటించినది. 1999 నుంచి ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ కవితా దినోత్సవం జరుపుకుంటున్నారని తులసి రెడ్డి అన్నారు.కవిత్వం ఒక అద్భుత కళ. మనిషిలోని భావాలను, ఆలోచనలను అనుభూతులను లయబద్ధమైన పదాలతో భావోద్వే గాపూరితంగా వ్యక్తీకరించే సాహితీ ప్రక్రియ అన్నారు. ఆదికవి వాల్మీకి మొదలుకొని ఆధునిక కవుల వరకు కవులు సమాజానికి మార్గనిర్దేశం చేశారన్నారు. శ్రీ శ్రీ, వేమన, బద్దెన, గురజాడ, అన్నమయ్య, వీం బ్రహ్మేంద్రస్వామి, బాకీమ్ చంద్ర చటర్జీ, రవీంద్రనాథ్ ఠాగూర్, వేములపల్లి శ్రీకృష్ణ, రాయప్రోలు సుబ్బారావు తదితర కవులు తమ కవితల ద్వారా సమాజాన్ని చైతన్యపరిచారు. జాతీయ ఉద్యమాలకు ప్రేరణ కల్పించారు. కవి ఎప్పుడు సమాజ హితాన్ని కోరుతాడు. అందువల్ల ప్రతి ఒక్కరిలో కవిత హృదయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తులసి రెడ్డి అన్నారు.

## ప్రతి ఎకరాకూ, చివరి ఆయకట్టు వరకూ సాగునీరిస్తాం

**- టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి**



**వేముల - సూర్య వాస్తవం:** సాగునీటి సమస్యలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఎకరాకు సాగు నీరు ఇస్తామని టిడిపి ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం మండలంలోని బచ్చయ్యగారిపల్లె వద్ద గల నాయుని చెరువు నుంచి వేంపల్లి మండలంలోని బక్కనగారిపల్లి, భూమయ్యగారిపల్లి, రాచకుంటపల్లి చెరువులకు టిడిపి ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి, తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి,వేంపల్లి ఇంచార్జ్ అంజుగుట్ట రఘునాథరెడ్డి, పేర్ల శేషారెడ్డి, నాయిని చెరువు చైర్మన్ కూనపూరి రాములు, నీటిపారుదల శాఖ డిఈ జ్యోతి,ఏఈ చైతన్యలు ముందుగా ప్రత్యేక పూజలు చేసి అనంతరం మోటర్లు ఆన్ చేసి నీటిని విడుదల చేశారు.ప్రస్తుతం ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో నీటి కొరతతో పంటలు ఎండిపోతాయనే ఆందోళనలో ఉన్న రైతులకు ఈ నీటి విడుదల ప్రాణాధారంగా మారింది. శనివారం విడుదల చేసిన నీటితో వందల ఎకరాల్లో పంటలు నిలబడి, సాగు పనులు వేగవంతం కానున్నాయని రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ సాగునీరు అందించడం రైతు భవిష్యత్తును కాపాడడమేనని అన్నారు. చెరువుల అనుసంధానం, కాలువల శుద్ధి, నీటి సమర్థ వినియోగం ద్వారా ప్రతి చేను కూ నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతు బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ సాగునీటి వనరుల అభివృద్ధి టిడిపి పార్టీ ప్రాధాన్యతల్లో ఒకటని స్పష్టం చేశారు. వర్షాధార వ్యవసాయం మీద ఆధారపడకుండా స్థిరమైన నీటి సరఫరా వ్యవస్థలను బలోపేతం చేయడం



ద్వారా రైతులకు భరోసా కల్పించాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.అనంతరం తుంగభద్ర హై లెవల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి మాట్లాడుతూ చెరువులు, కాలువలు పరస్పరం అనుసంధానం అవ్వడం వల్ల నీటి పంపిణీ సమర్థంగా జరుగుతుందని చెప్పారు. ఈ విధానంతో నీటి వృథా తగ్గి, తక్కువ నీటితో ఎక్కువ భూమిని సాగులోకి తేవచ్చని వివరించారు.అనంతరం నాయకులు,స్థానిక రైతులు సాగునీటి సమస్యలను వివరిస్తూ రైతులకు అవసరమైన మౌలిక వసతులు,చెరువుల పరిరక్షణతో పాటు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, సమయానికి నీటిని విడుదల చేయడం ద్వారా రైతులకు గరిష్ట ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.ఈ నీటి విడుదల కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు,స్థానిక నాయకులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.సాగునీటి సమస్యలు కొంతవరకు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఈ నీటి విడుదలతో వ్యవసాయ కార్యకలాపాలు మరింత ఊపందుకుని, పంట దిగుబడులు పెరిగే అవకాశాలు ఉన్నాయని రైతులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బ్రహ్మయ్య, క్లస్టర్ కన్వీనర్ భాస్కర్ రెడ్డి, కో కన్వీనర్ కూనపూరి శివరాం,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చంద్ర వర్ధన్ రెడ్డి, మబ్బు చింతలపల్లి శ్రీనాథ్ రెడ్డి,నాయని చెరువు కమిటీ డైరెక్టర్లు,వేముల,వేంపల్లి మండల నాయకులు పాల్గొన్నారు.

-ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్
- ఉర్దూలో సంభాషించి రంజాన్ శు భాకాంక్షలు తెలిపిన ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్ బాబు
- భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు జరుపుకున్న ముస్లిం సోదరులు

# సౌభ్రాతృత్వానికి ప్రతీక రంజాన్



**కుప్పం – సూర్య వాస్తవం:** సౌభ్రాతృత్వానికి రంజాన్ పండుగ ప్రతీక అని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు.నెల రోజులు పాటు తమ ఐహిక సుఖాలను త్యజించి,అమృత మూర్తి మొహమ్మద్ ప్రవక్త ప్రవచించిన సందేశాన్ని తుచ తప్పకుండా పాటించి ఉపవాసాలు కొనసాగించడం ఆదర్శనీయం అన్నారు.పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్ బాబు ఉర్దూ లో మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.మత సామరస్యం, ఆకలి విలువ, కష్టపడే తత్వం రమదాన్ నెలలో ప్రతి ఒక్కరూ నేర్చు కుంటారని అన్నారు. త్యాగనిరతికి స్పష్టమైన అర్థం రంజాన్ పండుగ అని తెలిపారు. కాగా కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో శనివారం రంజాన్ పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. శుక్రవారం సాయంత్రం నెలవంక కనిపించడంతో రంజాన్ ఉపవాస దీక్షలు విరమించిన ముస్లింలు శనివారం ఈద్ ఉల్ ఫితర్ పండుగని జరుపుకున్నారు. అల్లా రక్షణ, కరుణ అందరూ పొందాలన్న ఆశయంతో కొత్త వస్త్రాలు ధరించి పరిమళ ద్రవ్యాల వాతావరణంతో ధనిక బీద తేడా లేక సహృదయాలతో ముస్లిం సోదరులు దువా చేశారు. అందరికీ మంచి జరగాలని, హిందూ ముస్లింల ఐక్యత అజరామరంగా నిలవాలని ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు అలింగనం చేసుకొని ఈద్ ముబారక్ లు చెప్పుకున్నారు. గ్రామ వీధులలో పండగ సందర్భంగా రంజాన్ కు సంబంధించిన తక్బీర్ పఠిస్తూ అందరితో కలిసి స్థానిక ఈద్గా మైదానాలకు చేరుకున్నారు.ఈ సందర్భంగా మతపెద్దలు మంచి జ్ఞానం, ప్రవర్తన, ఆరోగ్యాన్ని ప్రపంచ మానవాళికి ప్రసాదించాలని దువా ద్వారా అల్లా ను స్మరించారు. ఈ పండుగ సందర్భంలో ఆధ్యాత్మిక చింతనతో ద్వేషాలను విడనాడి ప్రేమాను రాగాలతో ఈద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



ఈ రంజాన్ పండుగని కుప్పం నియోజకవర్గంలోని శాంతి పురం, రామకుప్పం, గుడుపల్లి, కుప్పం, మండలాల పరిధిలో ఉన్న ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపు కున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలతో పాటు ఏపీ ఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం, సీనియర్ టీడీపీ నేతలు పి.గోపీనాథ్,కౌన్సిలర్ జాకీర్, షాదీమహల్ కమిటీ ఛైర్మన్ సర్దార్, క్లస్టర్ ఇంచార్జ్ కణ్ణన్, అన్సర్ బాషా, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్,సత్యేంద్ర శేఖర్, ఇతర మైనారిటీ నేతలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు కుప్పం రూరల్ సిఐ జె మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో కుప్పం పోలీసులు రంజాన్ పండుగను శాంతియుత వాతా వరణంలో జరుపుకనేలా భద్రతా ఏర్పాట్లు చేశారు.

ఘనంగా వైసీపీ పట్టణ ఉపాధ్యక్షుడు

# పార్నపల్లి కిషోర్ జన్మదిన వేడుకలు

- పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవే తన కర్తవ్యం



**పులివెందుల –సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణ వైకాపా ఉపాధ్యక్షుడు, 4వ వార్డు మాజీ కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ జన్మదిన వేడుకలను పట్టణంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం పులివెందుల రాణి తోపు వద్ద మాజీ కౌన్సిలర్ కోడి రమణ, మాజీ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి లు ఏర్పాటు చేసిన కేకును, వైకాపా నాయకులు కలందర్, రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ కొంగనపల్లి విజయకుమార్, ఏర్పాటుచేసిన కేకును, వైకాపా నాయకులు చెన్నూరు కార్తీక్, ఆదినారాయణ రెడ్డిలు ఏర్పాటుచేసిన కేకును,తొండూరు వైకాపానాయకులు శ్రీనివాసులు యాదవ్, లక్ష్మిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గంగరాజులు ఏర్పాటుచేసిన కేకులను పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ హాజరై కేక్ లనుకట్ చేసి వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లపల్లె కిషోర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు. కిషోర్ ఇలాంటి ఉన్నత పదవులను ఎన్నో పొందాలని వారు ఆకాంక్షించారు. వార్డులో ఏ చిన్న సమస్య వచ్చినా ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే విషయంలో ముందుండేవాడు అన్నారు. పార్నపల్లె కిషోర్ అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. అంతకుముందుగా పార్నపల్లి కిషోర్‌ను వారు దృశ్యాలువాలతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేరంగుల చంద్రమౌళి, మాజీ కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, కనక, రాయుడు, మిట్టీ ప్రసాద్, రవి, అజార్, ప్రశాంత్ ప్రసాదు విజయ్ తోటం శెట్టి హరి వెంగల్ రాయుడు , ఇతర వైకాపా నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# చక్రాయపేట ఎంపిపి ఇంట్లో చోరి

- 5 తులాలు బంగారు,

అరకేజీ వెండి అపహరణ

**వేంపల్లె – సూర్య వాస్తవం :** వేంపల్లెలోని చైతన్య పాఠశాల ప్రాంతంలో నివాసం ఉంటున్న చక్రాయపేట మండల ఎంపిపి మాధవి బాలకృష్ణ ఇంట్లో శనివారం తెల్లవారుజామున చోరి జరిగింది. దీంతో ఇంట్లో ఉన్న 5 తులాలు బంగారు, అర్ద కేజీ వెండి గుర్తు





తెలియని దుండుగులు చోరి చేసినట్లు బాధితుడు బాలకృష్ణ తెలిపారు. బాధితుడి వివరాలు మేరకు చక్రాయపేట మండల ఎంపిపి మాధవి బాలకృష్ణ వేంపల్లెలోని చైతన్య పాఠశాల ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. ఉగాది, రంజాన్ పండుగలు సంధర్భంగా విద్యార్థులకు శెలవులు ఇవ్వడంతో పిల్లలను తీసుకొని స్వంత గ్రామమైన చక్రాయపేట మండలంలోని సురభి గ్రామంలోని మలికి వాండ్ల పల్లెకు కుటుంబ సమేతంగా ఇంటికి తాళాలు వేసి వెళ్లారు. శనివారం సాయంత్రం బాలకృష్ణ సోదరి లక్ష్మి దేవి శుభ కార్యానికి పిలవడానికి వేంపల్లెకు రావడం జరిగింది. ఇంటికి చెందిన వాకిళ్లు తెరిచి ఉండడంతో సోదరుడు ఇంట్లో ఉన్నాడని వెళ్లి చూడగా ఇంట్లో ఉన్న రెండు బిరువాలు తెరిచి ఉండడం గమనించింది. దొంగలు పడ్డారని భయంతో సోదరుడైన బాలకృష్ణ కు ఫోన్ చేసింది. తాను మలికి వాండ్ల పల్లెలో ఉన్నామని చెప్పగా, మీ ఇంట్లో చోరి జరిగిందని త్వరగా రావాలని చెప్పడంతో హుటాహుటిన వేంపల్లెకు వచ్చి ఇంట్లో పరిసరాలను చూసి పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. రెండు బిరువాల్లో పరిశీలించగా 5 తులాలకు సంబంధించిన రెండు బంగారు చైన్లు, కమ్మలు, ఉంగారాలుతో పాటు అర్ద కేజీ వెండి వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు చోరికి గురి అయినట్లు తెలిసింది. దీంతో వేంపల్లె పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని చోరి జరిగిన ఇంటిని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రెండు చోట్ల వేరు వేరు ప్రాంతాల్లో చోరిలు జరగడంతో ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు.

శ్రీ ఋష్యశృంగ మహాముని ఆశ్రమంలో

# అన్నదానం చేసిన అన్నదాత శంకర్ గౌడ్

**శింగనమల– సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా శింగనమల మండలం జాతీయ రహదారి, అమరావతి రోడ్డు శింగనమల క్రాస్‌లో శ్రీ ఋష్య శృంగమహాముని, శ్రీ గంపమల్లయ్య స్వామి, శ్రీరంగరాయలు వారి జ్ఞాపకార్థంగా 38 వ శనివారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జె.రామ్ చరణ్ యాదవ్ మాట్లాడుతూ 38 వారాలు అన్నదాన కార్యక్ర ˇమానికి సహకరించిన భక్తులందరికీ ఆ స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. శ్రీ ఋష్య శృంగ మహాముని, శ్రీ గంప మల్లయ్య స్వామి వారికి పూజాకార్యక్రమాలు నిర్వహించి అనంతరం ఈరోజు అన్నదాత నార్పల మండలం నడిమిదొడ్డి గ్రామానికి చెందిన శంకర్ గౌడ్ వీరికి వీరి కుటుంబమునకు ఆదేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము అని అన్నారు.ఈ 38 వారాలు అన్నదాన కార్యక్రమానికి స్వామివారి భక్తుడు గోవిందరాయుని పేట గ్రామానికి చెందిన ఏకుల ఆది నరసింహులు టమోటాబాక్స్ కూరగాయలు అందించినారు అలాగే అనంతపురం కాయగూరల నారాయణస్వామి, భాస్కర్ రాయల్, బాబయ్య పచ్చిమిరపకాయలు అందించినారు శింగనమల గ్రామానికి చెందిన మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు బెస్త వెంకట నారాయణ చల్లని నీళ్లు ఏర్పాటు చేసినారు ఈ 38 వారాల అన్నదాన కార్యక్రమానికి సహకరించిన భక్తులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదములు అని తెలిపారు. ఈరోజు అన్నదానము చేసిన శంకర్ గౌడ్ కుటుంబ





సభ్యులు అయిన వీరాంజి గౌడ్, జగదీశ్ వీరికి స్వామి వారి చిత్రపటాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్దమట్లగొంది సురేంద్ర యాదవ్,ఆటో ఋషింగమయ్య, పులినారాయణస్వామి, నిదనవాడ నాగిరెడ్డి, బండమీదపల్లి ఆనంద్, వడ్డే సంజీవులు, శివపురం వడ్డే ఆదెన్న పూజారి నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు. మరియు ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. భక్తులందరికీ ఆ శ్రీ ఋష్య శృంగ మహాముని,శ్రీ గంపమల్లయ్య స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము అని అన్నారు

కస్తూరి బాయ్ విద్యాలయం

# ప్రిన్సిపాల్‌కు ఘన సత్కారం



**ఉరవకొండ – సూర్య వాస్తవం :** స్థానిక మండల పరిధిలోని జన విజ్ఞాన వేదిక స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో కస్తూరిబాయ్ గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ తులసిప్రియను స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్ యాదవ్, మాట్లాడుతూ విద్యార్థినుల తీర్చిదిద్దుతున్న అభ్యున్నతికి ప్రిన్సిపల్ చేస్తున్న కృషిని ప్రశంసించారు.

ఎన్ఐసీ కంటింగెంట్

# ఇన్‌చార్జిగా విష్ణుప్రియకు అవకాశం

**అనంతపురం – సూర్య వాస్తవం :** అనంతపురంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో వృక్షశాస్త్ర అధ్యాపకురాలిగా, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న ఎం.విష్ణుప్రియ మైసూర్‌లో జరిగే నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ (ఎన్.ఐ.సీ)కి ఆంధ్రప్రదేశ్ కంటింగెంట్ ఇన్‌ఛార్జిగా ఎంపికయ్యారు. ఈ నెల 23 నుంచి 29వ తేదీ వరకు జరిగే క్యాంప్‌లో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం (ఎస్.కె.యూ) టీంనకు కంటింగెంట్ ఇంచార్జ్ గా 10 మంది ఎన్.ఎస్.ఎస్ వలంటీర్లు(ఐదు మంది అబ్బాయిలు, ఐదు మంది అమ్మాయిలు)తో హాజరుకానున్నారు. టీం శిబిరంలో మన




రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలు, కళలు, దేశభక్తి నాటికలు, బృంద నృత్యాలు, మన రాష్ట్ర ఇతర ప్రత్యేకతలను అక్కడ ప్రదర్శించనున్నారు. ఈ విషయం గురించి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.పద్మశ్రీ మాట్లాడుతూ తమ కళాశాలలో వృక్షశాస్త్ర అధ్యాపకురాలిగా, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గా సమర్థవంతంగా పని చేస్తూ కళాశాల కీర్తిని జాతీయ స్థాయిలో చాటుతున్న విష్ణుప్రియను అభినందించారు. ఆమెతో పాటు బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎం.దీపిక, తృతీయ సంవత్సరపు విద్యార్థి రాహుల్ ఎంపిక కూడా ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు. ప్రిన్సిపాల్ సహా విద్యాసంబంధ సమన్వయకర్త టి.జితేంద్ర, అకడమిక్ కో- ఆర్డినేటర్ డాక్టర్ ఎం.విష ్ణుప్రకాశ్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నాగభూషణ్, అభినందనలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి మృతి పట్ల దిగ్భ్రాంతి

**- రాజకీయంగా అనేక పదవులకు వన్నె తెచ్చిన ప్రజానాయకుడు**



**రాయదుర్గం- సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి మృతి పట్ల రాజకీయ వర్గాల్లో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తమవుతోంది. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే పలువురు నాయకులు ఉదయం ఆయన స్వగ్రామమైన రాయంపల్లికి చేరుకుని పార్థివదేహానికి నివాళులర్పించారు. ఆయన మరణం జిల్లా రాజకీయాల్లో తీరని లోటుగా మిగిలిందని నాయకులు పేర్కొన్నారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఆమిలినేని సురేంద్రబాబు, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, రాయ దుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ యువ హనుమంత రెడ్డి, టిడిపి నాయకులు ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. హనుమంతరాయ చౌదరి తన రాజకీయ ప్రస్థానాన్ని వార్డు సభ్యుడిగా ప్రారంభించి ప్రజాసేవలో నిబద్ధతతో ఎదిగారని వారు గుర్తుచేశారు. అనంతరం సర్పంచ్‌గా, మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా, అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా దాదాపు 10 సంవత్సరాల పాటు సేవలందించి పార్టీకి, ప్రజలకు విశేష సేవలు చేశారని కొనియాడారు. 2014లో ఎమ్మెల్యేగా విజయం సాధించి కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. పేదల పట్ల ఆయనకు ఉన్న మమకారం, సేవాభావం వల్ల ప్రజల హృదయాలలో చిరస్మరణీయునిగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన మరణం పార్టీకి, జిల్లాకు అపూర్వ నష్టమని, ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారానే నిజమైన నివాళి అర్పించగలమని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, భగవంతుడు వారికి మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**- రూ.20వేలు అందజేసిన ఎక్స్ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాస్ రెడ్డి**



**గార్లదిన్నె - సూర్య వాస్తవం :** గార్లదిన్నె మండలం ముంటిమడుగు గ్రామంలో నివాసముంటున్న ఖాజవలి కుమారుడు నూర్ బాషా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఈ రోజు వేకువజమున మరణించాడు విషయం తెలుసుకున్న ఎక్స్ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాస్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆ కుటుంబం ధైర్యంగా ఉండాలని ఈ పవిత్రమైన రంజాన్ రోజున ఇలా జరగడం చాలా బాధాకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారప రెడ్డి, మాజీ సర్పంచ్ గంగాధర్, నారాయణ రెడ్డి, బాబయ్య, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో ఈద్గా ప్రాంగణంలో ప్రత్యేక ప్రార్థనలు

**- ఒకరినొకరు ఆలింగణం చేసుకుంటూ భాయ్ భాయ్ అన్న ముస్లిం సోదరులు**



**గార్లదిన్నె - సూర్య వాస్తవం:** స్థానిక మండల పరిధిలో కల్లూరు గ్రామంలోని ఈద్గా ప్రాంగణంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజ్,ఆధ్యాత్మిక ప్రార్థనలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త జామియా మసీద్,మదీనా మసీద్, బిలాల్ మసీద్ అబుబా కర్ మసీద్, సంబంధించిన మత పెద్దలు విచ్చేసి ప్రత్యేక నమాజ్ చేయించడమే కాకుండా, రంజాన్ విశిష్టతను చాటిచెప్పేలా అద్భుతమైన 'బయాన్' (ప్రసంగం) చేశారు. మసీదు కమిటీ సభ్యులైన ముత్వల్లి కమిటీ సభ్యులు అందరూ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత క్రమశిక్షణతో నిర్వహించబడింది. ఈ వేడుకల్లో గ్రామంలోని ముస్లిం నాయకులు మరియు కల్లూరు చుట్టుపక్కల ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశ శాంతి సౌభాగ్యాల కోసం ప్రత్యేక దువా చేశారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఈద్ ముబారక్ తెలుపుకుంటూ సోదరభావాన్ని చాటుకున్నారు.

## ఘనంగా జీఆర్టీ..జీవీకే ఇంగ్లీష్ మీడియం స్కూల్

# 11వ వార్షికోత్సవ వేడుకలు

**- పాల్గొన్న సుగవాసి ప్రసాద్ బాబు**



**కడప/అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** స్థానిక చిన్నచౌక్ పరిధిలోని రాయల్ గార్డెన్‌లో శనివారం సాయంత్రం జీఆర్టీ..జీవీకే ఇంగ్లీష్ మీడియం స్కూల్ 11వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు మరియు టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేశారు. వారికి స్కూల్ యాజమాన్యం నరసింహులు శంకర్, రజని దంపతులు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసాద్ బాబు మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలనే ఉద్దేశంతో ఉన్నత



అవకాశాలను వదులుకొని ఇక్కడ పాఠశాలను ఏర్పాటు చేసిన శంకర్, రజని గార్ల కృషి అభినందనీయమన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం మార్కుల కోసమే కాకుండా, నైపుణ్యంతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల ఉంటేనే అనుకున్న లక్ష్యాలను సాధించగలరని ఆయన పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రసాద్ బాబు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించింది.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు. వ్యాపారవేత్త, అతికారి కృష్ణ, డాక్టర్ రబ్బాని, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## విందులో పాల్గొన్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** పవిత్రమైన రంజన్ సందర్భంగా రాయ చోటి మున్సిపాలిటీ పరిధిలోని పలువురు పట్టణ టిడిపి మైనార్టీ నాయకులు ఇచ్చిన విందు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి 1.డీలర్ ఎజాష్ ఖాన్ 2. స్కూల్ కమిటి చైర్మన్ ఎజాస్ ఖాన్ 3.గవర్నర్ కళ్యాణమండపం జాఫర్ అలీ ఖాన్‌లు ఇచ్చిన విందు కార్యక్రమంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు వారి కుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న మైనార్టీ సోదర సోదరీమణులు అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి నాయకులు కార్యకర్తలు మరియు మైనార్టీ టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు..

## నేడు అద్భుత దృశ్యాన్ని వీక్షించండి

**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి పట్టణంలోని గుత్తి కోటలో కొండపై వెలసిన అతి పురాతాన మైన, మహిమాన్వితమైన శ్రీ లక్ష్మీనరసిం హస్వామి గుడిలో మర్చి 22వ తేదీ ఆదివారం ఉదయం 6:40 నిమిషములకు సూర్యభాగవానుడి కిరణా లతో నరసింహాస్వామిని అభిషేకిస్తాడు. కనుక ప్రజలు ఈ అధ్భుత దృశ్యాన్ని వీక్షించి తరించాలని శ్రీ నర సింహస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ తెలిపారు.



## చెంచమ్మ ఆలయంలో చోరీ

**- తాళాలు పగులగొట్టి మంగళసూత్రం, హుండీ నగదు అపహరణ**

**- క్లూస్ టీమ్ ఫింగర్‌ప్రింట్లు సేకరణ**

**- కేసు దర్యాప్తు ప్రారంభం**



**పెళ్లకూరు- సూర్య వాస్తవం :** చిల్లకూరు గ్రామంలోని చెంచమ్మ ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఆలయం తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించిన దుండగులు అమ్మవారి మెడలో ఉన్న మంగళ సూత్రాన్ని అపహరించడంతో పాటు హుండీలో ఉన్న సుమారు రూ.50 వేల వరకు నగదును దొంగిలించినట్లు సమాచారం. ఈ ఘటనపై ఆలయ నిర్వాహకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. సమాచారం అందుకున్న వెంటనే క్లూస్ టీమ్ సంఘటన స్థలానికి చేరుకుని ఆలయం పరిసర ప్రాంతాల్లో ఫింగర్‌ప్రింట్లు సేకరించారు. ఈ ఘటనపై పెళ్లకూరు పోలీస్ స్టేషన్ ఎస్సై దారం ఆదిలక్ష్మి దర్యాప్తు చేపట్టారు. ఆలయం వద్ద ఉన్న పరిసర ప్రాంతాలను పోలీసులు పరిశీలిస్తూ, చోరీకి పాల్పడిన వ్యక్తులను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామంలో జరిగిన ఈ చోరీ ఘటనతో స్థానిక భక్తుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఆలయాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వైసీపీ ఇన్‌చార్జ్ వై విశ్వేశ్వరరెడ్డి



**ఉరవకొండ -సూర్య వాస్తవం :** బెళుగుప్ప మండలం అంకంపల్లి గ్రామంలో అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న రైతు గోవర్ధన్ రెడ్డి మొక్క జొన్న పంటను పరిశీలించారు. ఐదు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల . కండ పూర్తిగా దెబ్బ తిన్నది అందువల్ల పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేనందున ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని చేయాలని కోరుకుంటున్నాను. అనంతరం బై విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ త్రిలోకనాథ్ రెడ్డి సీనియర్ నాయకులు మచ్చన్న శ్రీనివాసులరెడ్డి, రుద్రనంద యాదవ్,తిమ్మారెడ్డి బోయ నాగరాజు.అశోక్, మోపిడి సిద్దు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం దుద్దేకుంట గ్రామంలో అరటి రైతులని పంట వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతు శంకరయ్య మాట్లాడుతూ అకాల వర్షాలు గాలుల వల్ల అరటి చెట్లు నెలకు ఒరిగి అరటి గెలలు దెబ్బతిన్నాయి. యుద్ధం వల్ల విదేశాలకు వెళ్లడం ఆగిపోవడం వలన వ్యాపారస్తులు కొనడానికి రావడం లేదు. ఇప్పుడు ఒక టన్ను 3000 వేల రూపాయలు ధర పలుకుతుంది. పెట్టుబడి మాత్రం ఒక ఎకరానికి కనీసం లక్ష నుండి లక్షన్నర అవుతుంది అన్నారు. స్థానిక రైతు సుబ్బారాయుడు మొక్కజొన్న పంటను పరిశీలించి నష్టం గురించి వివరాలు అడుగి తెలుసుకున్నారు. వై విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే పంటలను పరిశీలించి నష్టపరిహారం విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం గంగవరం లోని ప్రసాద్ అనే రైతు పొలానికి వెళ్లి అరటి పంటను పరిశీలించి రైతుని పంట నష్టం వివరాలు అడిగి తెలుకున్నారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ పభుత్వ అధికారులు రైతుల పట్ల నిర్లక్ష్యం వహించడం మంచిది కాదు. ప్రభుత్వం అమెరికా నుండి కొన్ని వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతి చేసుకోవడం వలన స్థానిక రైతులు గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడుతున్నారు. కూటమి ప్రభుత్వం రైతుభరోసా సంత్సరానికి రూ.20వేలు ఇస్తామన్నారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పీఎం కిసాన్ కలుపుకొని ఇస్తున్నారు. అలాగే గెలిచిన మొదటి సంవత్సరం రైతులకు రైతుభరోసా చెల్లించలేదు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై అసహనం వ్యక్తం చేసాడు. కూటమి ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఉరవకొండ నియోజవర్గంలోని మిగతా మండలాల నుంచి పంట నష్టపోయిన రైతుల వివరాలు తీసుకొని సోమవారం అనంతపురం కలెక్టర్ తక్షణమే రైతులని ఆదుకోవాలని వినతిపత్రం అందచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ సీనియర్ నాయుకులు కార్యకర్తలు, త్రిలోకనాథ్ రెడ్డి వీరన్న శ్రీనివాసురెడ్డి, మచ్చన్న, తిమ్మారెడ్డి, రుద్రానంద యాదవ్ సిద్దు, నాగరాజు, అశోక్, చుట్టుప్రక్కల గ్రామాల వైసీపీ నాయకులు కార్యకర్తలు పాలొన్నారు

## విరోష్ జంట గొప్ప మనసు..
## మాధవి మంచితనం..
# ఆకట్టుకుంటున్న ఫోటోలు!



టాలీవుడ్ మోస్ట్ అడోరబుల్ కపుల్ విజయ్ దేవరకొండ – రష్మిక మందన్న మరోసారి వార్తల్లో నిలిచారు. ఈసారి సినిమా కబుర్లతో కాదు, తమ బంగారు మనసుతో అందరినీ ఆకట్టుకుంటున్నారు. తమ పెళ్లికి పిలవలేదని అలిగిన ఒక చిన్నారి అభిమానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, ఆ పాప ఫ్యామిలీని ఏకంగా తమ ఇంటికే పిలిచి విందు భోజనం వడ్డించారు. స్టార్ సెలబ్రిటీల హోదాను పక్కన పెట్టి, ఒక సామాన్య కుటుంబంతో వారు కలిసిన తీరు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ విశేషాలు చూద్దాం..

**మాట నిలబెట్టుకున్న విజయ్ – రష్మిక:**
రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో అంగరంగ వైభవంగా జరిగిన వీరి వివాహానికి తనను ఎందుకు పిలవలేదని ఒక చిన్నారి సోషల్ మీడియాలో క్యూట్‌గా ప్రశ్నించిన సంగతి తెలిసిందే. అప్పుడే విజయ్ ఆ పాపకు ప్రామిస్ చేశారు.. "నిన్ను ఇంటికి పిలిచి భోజనం పెడతాను" అని. అన్న మాట ప్రకారం, తాజాగా ఆ చిన్నారిని, ఆమె కుటుంబ సభ్యులను తన నివాసానికి ఆహ్వానించారు. విజయ్, రష్మికలు ఆ చిన్నారిని ఎత్తుకుని ముద్దులాడుతూ, స్వయంగా ఆమెకు ఇష్టమైన లడ్డూలు, పులిహోర వడ్డించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

**విజయ్ తల్లి మాధవి పెద్ద మనసు:** ఈ విందులో కేవలం విజయ్, రష్మికలు మాత్రమే కాకుండా విజయ్ కుటుంబం మొత్తం పాల్గొనడం విశేషం. ముఖ్యంగా విజయ్ తల్లి మాధవి గారు ఆ పాపపై చూపించిన ప్రేమ అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆ చిన్నారి తల్లికి బట్టలు పెట్టి, పాపకు సర్ప్రైజ్ గిఫ్ట్‌లు ఇచ్చి పంపడం చూస్తుంటే, ఒక సెలబ్రిటీ కుటుంబంలా కాకుండా ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబం తన బంధువులను ఆదరించినట్లుగా ఉంది. ఇక మాధవి ఆప్యాయత ఆ కుటుంబానికి ఎంతో సంతోషాన్ని ఇచ్చింది.

**ఫ్యామిలీ ఎమోషన్స్ – ఇన్ స్టా పోస్ట్ వైరల్:** విజయ్ ఫ్యామిలీతో గడిపిన ఆ మధుర క్షణాలను ఆ చిన్నారి కుటుంబ సభ్యులు ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ ఎమోషనల్ అయ్యారు. "విజయ్, రష్మిక మరియు వారి కుటుంబం చూపించిన ప్రేమాభిమానాలు మా గుండెల్లో ఎప్పటికీ ఉండిపోతాయి. ఇంతటి స్టార్ హోదాలో ఉండి కూడా వారు ఎంత ఒదిగిపోయి ఉన్నారో చూసి ముచ్చటేసింది. మాకు మా సొంత మనుషుల మధ్య ఉన్న భావన కలిగింది" అంటూ వారు రాసుకొచ్చారు. ఇక ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు కూడా "నిజమైన హీరో అంటే ఇదే" అంటూ ప్రశంసిస్తున్నారు.

**సామాజిక బాధ్యత – అభిమానులకు ఇచ్చే గౌరవం:**
సాధారణంగా స్టార్లంటే కేవలం స్క్రీన్ మీదే కనిపిస్తారని అనుకుంటారు. కానీ విజయ్, రష్మికలు తమ అభిమానులకు ఇచ్చే గౌరవం నిజంగా గ్రేట్. ఇక ఒక చిన్నారి అలిగితే దాన్ని తేలిగ్గా తీసుకోకుండా, స్వయంగా ఇంటికి పిలవడం అనేది వారి మంచితనానికి నిదర్శనం. వివాహం తర్వాత తమ తమ సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, ఇలాంటి విలువైన సమయాన్ని అభిమానుల కోసం కేటాయించడం నిజంగా అభినందనీయం. ఇక ఈ విరోష్ జంట ఇలాగే అందరినీ అలరించాలని కోరుకుందాం.

## నిహారిక గ్లామర్ టచ్..
## స్మైల్ తోనే కుర్ర కారు ఫిదా!



మెగా డాటర్ నిహారిక కొణిదెల ఇప్పుడు ఒకవైపు సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా, మరోవైపు సోషల్ మీడియా క్వీన్‌గా దూసుకుపోతున్నారు. తన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్, సహజమైన అందంతో నిత్యం వార్తల్లో నిలిచే నిహారిక, తాజాగా బ్లాక్ డ్రెస్‌లో మెరిసిపోతూ అభిమానుల మతి పోగొట్టారు. "ఈ డ్రెస్ నన్ను చాలా హ్యాపీగా ఉంచింది" అంటూ ఆమె షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. కేవలం గ్లామర్ మాత్రమే కాదు, తన కొత్త సినిమా 'రాకాస' ప్రమోషన్లతో కూడా ఆమె రచ్చ చేస్తున్నారు. ఆ విశేషాలు చూద్దాం..

**బ్లాక్ డ్రెస్‌లో మెరిసిన మెగా బ్యూటీ:**
నిహారిక కొణిదెల స్టైల్ ఎప్పుడూ డిఫరెంట్‌గా ఉంటుంది. తాజాగా ఆమె ఫుల్ లెన్త్ బ్లాక్ ఫ్రాక్‌లో అద్భుతమైన ఫోటో షూట్ చేశారు. ఆ డ్రెస్‌లో ఆమె చూపిస్తున్న చిరునవ్వు, ఆత్మవిశ్వాసం కుర్రకారును ఫిదా చేస్తున్నాయి. "ఝుఅ ఎశీబ వశ్రీశ్రీ ్ఘ్రుఁ ్త్రఱం నతీవం ఝునవ ఎవ తీఝుశ్రీశ్రీఎ ఘ్రుజూజూఎ?" అంటూ ఆమె అడిగిన ప్రశ్నకు నెటిజన్లు "మీ స్మైల్ ఇంకా బాగుంది" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. నిర్మాతగా బిజీగా ఉన్నా, తన గ్లామర్ టచ్‌తో ఫ్యాన్స్‌ను అలరించడం ఆమెకు వెన్నతో పెట్టిన విద్య అని మరోసారి నిరూపించుకున్నారు

**నిర్మాతగా 'రాకాస' హంగామా:**
ఇక నిహారిక నటిగా ప్రయాణం మొదలుపెట్టిన ఇప్పుడు నిర్మాతగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. రీసెంట్‌గా 'కమిటీ కుర్రోళ్లు' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న ఆమె, ఇప్పుడు 'పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్' బ్యానర్‌పై 'రాకాస' అనే కామెడీ హారర్ ఫాంటసీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మానస శర్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. కేవలం డబ్బులు పెట్టడమే కాకుండా, సినిమా ప్రమోషన్లలో కూడా నిహారిక యాక్టివ్‌గా పాల్గొంటూ ప్రాజెక్ట్‌పై హైప్ క్రియేట్ చేస్తున్నారు.





## ఈ నలుగురూ.. ఐపీఎల్ మొదటినుంచి..
# ఆ ఇద్దరూ జస్ట్ మిస్

భారత క్రికెట్ గురించి ఒక్క మాటలో చెప్పాలంటే.. 1983 వన్డే ప్రపంచ కప్ గెలుపునకు ముందు తర్వాత..! టి20ల్లో అయితే 2008లో మొదలైన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)కు ముందు తర్వాత..! అని చెప్పుకోవాలి...! అంతగా భారత క్రికెట్ ను మార్చేశాయి ఈ రెండు సందర్భాలు. మరీ ముఖ్యంగా ఐపీఎల్ అయితే ప్రపంచ క్రికెట్ లో భారత్ ను తిరుగులేని శక్తిగా నిలిపింది. ఇప్పుడు మరొక్క వారం రోజుల్లో లీగ్ 19వ ఎడిషన్ ప్రారంభం కానుంది. డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఈ నెల 28న సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్ హెచ్)తో తలపడనుంది. ఏటా జరిగే హై ఓల్టేజ్ మ్యాచ్ (డిఫెండింగ్ చాంపియన్ వర్సెస్–రన్నరప్)కు భిన్నంగా జరుగుతుండడం గమనార్హం. 2008లో మొదలైంది ఐపీఎల్. 2026లో 19వ సీజన్ జరగనుంది. మరి ఈ 18 ఏళ్లలో మొదటినుంచి లీగ్ లో ఉన్నది ఎంతమంది..? కనుమరుగు అయినది ఎంతమంది? అంటే, ఉన్నది నలుగురే అని చెప్పాల్సి ఉంటుంది. ఆ నలుగురూ భారత క్రికెటర్లే కావడం ఇక్కడ విశేషం. మహేంద్ర సింగ్ ధోనీ, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, మనీశ్ పాండేలు 2008 నుంచి లీగ్ లో ఉన్నారు. అయితే, మరో ఇద్దరు ఈ చాన్స్ ను త్రుటిలో కోల్పోయారు. ఈ ఏడాది రాజస్థాన్ రాయల్స్ కు ఆడనున్న ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా, మిడిలార్డర్ బ్యాటర్ అజింక్య రహానేలు కూడా 2008 నుంచి లీగ్ లో ఉన్నప్పటికీ 2010లో ఆడలేదు. ధోనీ కూడా 2008 నుంచి ఒకటే టీమ్ కు ఆడిన రికార్డు విరాట్ కోహ్లి (రాయల్ చాలెంజర్స్ బెంగళూరు). కోహ్లి గొప్పదనం ఏమంటే, తాను ఒకసారి ఇష్టపడితే దానితోనే కొనసాగడం. అందుకే, బెంగళూరును విడిచిపెట్టలేదు. అయితే, ధోనీ కూడా చెన్నై సూపర్ కింగ్స్ తో ఇలానే కొనసాగాడు. కానీ, చెన్నైపై ఫిక్సింగ్ ఆరోపణలు రావడంతో రెండు సీజన్ల పాటు ఆ జట్టు పుణె సూపర్ జెయింట్స్ గా పేరు మార్చుకుని ఆడింది. ఇక రోహిత్ శర్మ.. లీగ్ తొలి ఎడిషన్ లో అప్పటి దక్కన్ చార్జర్స్ (సన్ రైజర్స్ హైదరాబాద్)కు ప్రాతినిధ్యం వహించడం గమనార్హం. ఆ తర్వాత ముంబై ఇండియన్స్ కు మారిన రోహిత్.. ఆ జట్టుకు ఐదు టైటిళ్లు అందించాడు. చాశ్రీంశీ =ఘుస – కావ్య మారన్ పై హేట్ హీట్.. అతడు మాత్రం సింపుల్ కూల్.. తొలి సెంచరీ మొనగాడు.. ఐపీఎల్ లో సెంచరీ కొట్టిన తొలి భారతీయ క్రికెటర్ ఎవరు? అంటే, మనీశ్ పాండే. కర్ణాటకకు చెందిన మనీశ్.. 2009లోనే సెంచరీ కొట్టాడు. అప్పటికి అతడికి 18 ఏళ్లే. కోహ్లి, జడేజా, రహానేతో పాటు 2008లో అండర్ 19 ప్రపంచ కప్ గెలిచిన యువ టీమ్ఇండియా సభ్యుడైన మనీశ్.. సీనియర్ జట్టులో మాత్రం కుదురుకోలేకపోయాడు. ఇక లీగ్ లో తొలుత ఆర్సీబీకి ఆడిన అతడు తర్వాత సన్ రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్, పుణె వారియర్స్, ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్, కోల్ కతా నైట్ రైడర్స్ కు మారాడు. ఇప్పుడు కోల్ కతాకే ఆడుతున్నాడు. కాగా, విదేశీ క్రికెటర్లు ఎవరూ 2008 నుంచి ఇప్పటివరకు ఐపీఎల్ లో లేరు.

## ఐర్లాండ్ పర్యటన ఫిక్స్

– టీమిండియా రెండు టి 20 లు ఆడనుంది :BCCI) భారత క్రికెట్ జట్టు జూన్‌లో Ireland national cricket teamతో రెండు టి 20 మ్యాచ్‌లు ఆడనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ మ్యాచ్‌లు జూన్ 26, 28 తేదీల్లో దీవశ్రీఝర్ లో జరగనున్నాయి. 2007 తర్వాత మళ్లీ బెల్‌ఫాస్ట్ వేదికపై టీమిండియా మ్యాచ్ ఆడటం విశేషం.

**బెల్‌ఫాస్ట్‌లో మ్యాచ్ ఆడటం ఇదే మొదటిసారి ....**
ఇటీవలి సంవత్సరాల్లో భారత్ మూడు సార్లు ఐర్లాండ్ పర్యటనకు వెళ్లినా (2018, 2022, 2023), బెల్‌ఫాస్ట్‌లో మ్యాచ్ ఆడటం మాత్రం ఇదే మొదటిసారి అని బిసిసిఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. ఈ టూర్‌పై రెండు రోజుల క్రితమే ఐర్లాండ్ క్రికెట్ డైరెక్టర్ గ్రాహమ్ వెస్ట్ కూడా సంకేతాలు ఇచ్చారు.

జూన్‌లో ముందుగా భారత్ Afghanistan national cricket team ఒక టెస్ట్, మూడు వన్డేలు ఆడనుంది. ఆ సిరీస్ జూన్ 20న ముగిసిన తర్వాత టీమిండియా ఐర్లాండ్‌కు ప్రయాణిస్తుంది. అనంతరం జూలై 1 నుంచి England national cricket team తో ఐదు టీ20లు, మూడు వన్డేల సిరీస్ ఆడనుంది.



సూర్య వాస్తవం
Truth of News
http://www.suryavastavam.in



# ఘనంగా రంజాన్ వేడుకలు - ప్రత్యేక ప్రార్థనలు



**వేంపల్లె -సూర్య వాస్తవం :** వేంపల్లె గ్రామంలో ముస్లిం మైనార్టీ సోదరులు అందరూ ఘనంగా ఈదుల్ ఫితర్ ను ఘనంగా నిర్వహించారు. ముస్లింలు పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా శనివారం స్థానిక ఈద్గా మైదానంలో ముస్లిం మైనార్టీ సోదరులు అందరూ సామూహిక ప్రార్థనలు జరిపారు. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ముస్లిం సోదరులు అందరు ఉదయాన్నే లేచి కొత్త బట్టలు తొడిగి ఈద్గా వద్దకు ప్రత్యేక ప్రార్థనలు కోసం చేరుకున్నారు. ప్రత్యక ప్రార్థనల్లో రెండు రకాతులు నమాజ్ ను మర్కస్ మసీదు మదరాసా మౌలానా అబుబకర్ ఈదుల్ ఫితర్ అంటే దానధర్మాలు చేయమని మైనార్టీ సోదరులకు వివరించారు. షవ్వాల్ నెల మొదటి రోజున జరుపుకునే అతిపెద్ద వేడుకల్లో రంజాన్ పండుగని మౌలానా అబుబకర్ అన్నారు. దానధర్మాలు (జకాత్) చేయడం ఈ పండుగ ప్రత్యేకతని తెలిపారు. ఇది సోదరభావాన్ని, సంతోషాన్ని పంచుకునే పండుగ అన్నారు. దేశంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థనలు చేసినట్లు మౌలానా తెలిపారు. అలాగే వేంపల్లె మండలంలోని మదీనాపురం, వీరన్నగట్టుపల్లె, పాములూరు గ్రామంలో కూడ ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం నెల రోజుల ఉపవాస దీక్షల తర్వాత ప్రత్యేక నమాజ్ చేసి ముస్లిం సోదరులు అందరూ అలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపు కున్నారు. అలాగే ఏమైనా తప్పులు ఉంటే క్షమించాలని ఒక్కరిని ఒక్కరూ వేడుకున్నారు. ఈద్గాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ నర్సింహులు ఆధ్వర్యంలో పోలీ సులు బందోబస్తు నిర్వహించారు. ముస్లిం సోదరులు అందరికి టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, మాజీ ఇన్ చార్జ్ సర్పంచ్ రాచినేని శ్రీని వాసులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సొదరులు అందరూ పాల్గొన్నారు.

**పామిడి రూరల్‌లో..** పామిడి మండలంలోని పాళ్యం గ్రామంలోని ఈద్గా ప్రాంగణంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని



ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజ్ మరియు ఆధ్యాత్మిక ప్రార్థనలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త మౌలానా హబీబుర్ రహ్మాన్ అష్రఫి, విచ్చేసి ప్రత్యేక నమాజ్ చేయించడమే కాకుండా, రంజాన్ విశిష్టతను చాటిచెప్పేలా అద్భుతమైన 'బయాన్' (ప్రసంగం) చేశారు. జామియా మసీదు కమిటీ సభ్యులైన ముత్వల్లి దౌలా సాబ్, సెక్రటరీ మహమ్మద్ సాబ్, ట్రెజరర్ శర్మాస్ వలి, మీరా సాబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత క్రమశిక్షణతో నిర్వహించబడింది. ఈ వేడుకల్లో గ్రామంలోని ముస్లిం నాయకులు మరియు పాళ్యం జమాత్ పెద్ద సంఖ్యలో పాల్గొని దేశ శాంతి సౌభాగ్యాల కోసం ప్రత్యేక దువా చేశారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఈద్ ముబారక్ తెలుపుకుంటూ సోదరభావాన్ని చాటుకున్నారు.

**పులివెందులలో..** తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) వేడు కలు మార్చి 21న అత్యంత





ఘనంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. శని వారం రంజాన్ పండుగను పుర స్కరించుకొని పులివెందుల లోని కోతి సమాధి వద్ద ఉన్న, మసీదు శ్రీరామ థియేటర్ వద్ద ఉన్న మసీదు తదితర మసీదులలో మత పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తూ ఒకరినొకరు ఆలింగనం చేసు కుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకు న్నారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం కేవలం ఉపవాస దీక్షలే కాకుండా, దాన ధర్మాలు జకాత్, ప్రతీకగా నిలుస్తుంది. ఈ నెలలో ఆకలి విలువను తెలుసుకుంటూ, పేదలకు సహాయం చేయడం, జకాత్ (ఆస్తిలో 2.5% దానం) చెల్లించడం ద్వారా సమాజంలో సమనత్వాన్ని పెంచి, అల్లాహ్ ఆశీస్సులు పొందు తారు. ఇది త్యాగానికి, క్రమశిక్షణకు మరియు సాటి మనుషుల పట్ల ప్రేమకు నిదర్శనం అని,నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల (రోజా) అనంతరం, ముస్లిం సోదరులు మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి, ఒకరికొకరు ఆలింగనం చేసు కుంటూ "ఈద్ ముబారక్" శుభాకాంక్షలు తెలుపుకుంటూ, కొత్త బట్టలు ధరించి, సేమియా, షీర్ ఖుర్మా వంటి వంటకాలతో పండుగను ఆస్వాదిస్తారని భక్తి మార్గ విశేషాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**బ్రహ్మంగారిమఠంలో...** రంజాన్ పండుగ(ఈద్-ఉల్-ఫితర్)



ఇస్లాం ధర్మములో అత్యంత పవిత్రమైనది, క్రమశిక్షణకు, దాతృ త్వానికి, సహనానికి ప్రతీకగా ఈ రంజాన్ పండుగ జరుపు కుంటారు. శనివారం ఉదయం నుండి మండలంలోని సోమిరెడ్డి పల్లి, రాజుపేట గ్రామాల్లో ఉంటున్న ముస్లిం సోదరులందరూ ప్రార్థనలు చేయడం ఇఫ్తార్ విందు పంచుకోవడం ద్వారా ఐక్యతను చాటుతారు. ఒక నెల రోజులుగా సూర్యోదయం నుండి సూర్యా స్తమ యం వరకు క్రమశిక్షణతో కూడిన ఉపవాసముండి ఆత్మశు ద్ధి చేసు కుంటారు. ఈ రంజాన్ పండుగలో పేదవారికి దానధర్మాలు చేయడం ముస్లిం సోదరుల ఆనవాయితీ. ఈ మాసంలోనే పవిత్ర ఖురాన్ అవతరించిందని వారి విశ్వాసం అందుకే నమాజ్ తరావిహ్ ప్రార్థ నలకు ప్రాముఖ్యత ఇస్తుంటారు. ప్రేమ, శాంతి, మరియు సోదర భావం కూడిన ఈద్ ముబారక్ శుభాకాంక్షలు కుల మతాలకు అతీతంగా హృదయానికి హత్తు కొని ఒకరికి ఒకరు ప్రేమను ఐక్యతను పంచుకుంటారు. మండలంలో రంజాన్ వేడుకలను ప్రత్యేక ప్రార్థనలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా జరుపుకున్నారు.

**రాయదుర్గంలో...** పవిత్రమైన రంజాన్ పండుగలను ముస్లిం




సోదరులు పట్టణంలో ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణం లోని బళ్ళారి రోడ్డు కనేకల్ రోడ్ లో ఉన్న ఈద్గాలలో ఈదుల్ చిత్ర నమోదు అత్యంత భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో జరుపుకున్నారు. అనంతరం మత పెద్దల ఇస్లాం వాక్యాలను ముస్లిం సోదరులు ఆధ్యాత్మిక వాతావరణంలో జరుపుకొని ప్రతిచోట



ఆనందం శోధన భావంతో ముస్లిం సోదరులు కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు కాజీ మహమ్మద్ సైపుల్లా... ప్రభుత్వ ఖాజీ ఉత్తర్ ఉగ్ర హ స్మాన్ ఈ దినమోజును చదివి అనంతరం ఖుద్భా ప్రసంగం ఈదుల్ ఫిత్ రంజాన్ యొక్క ప్రాముఖ్యతను ముస్లిం సోదరులకు ప్రేమ సహనం మరియు ఐక్యతతో మెలగాలని సూచించి ప్రత్యేక ప్రాంతంలో శాంతి సందేశాలతో పాటు భారతదేశ అభివృద్ధి శ్రేయస్సు పరస్పర శుభ్రతృత్వం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సోదరులకు పిలుపునిచ్చారు.

**గుత్తిలో...** గుత్తి మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు పవిత్ర



రంజాన్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఈద్గా ల వద్దకు అధిక సంఖ్యలో చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హిం చారు. ఒ కరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ. ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్న మే రంజాన్ పర్వదినమన్నారు. ఆలా అందరు కలిసిమెలిసి పార్థన చేసు కొన్నారు.

**ఉరవకొండలో....**బెలుగుప్ప మండలం గంగవరం గ్రామంలో



ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన రంజాన్ పండుగ కార్య క్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులతో పాటు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియ జేసిన వై.విశ్వేశ్వర్ రెడ్డి అనంతరం వై విశ్వేశ్వరరెడ్డి మాట్లా డుతూ రంజాన్ అంటే ముస్లిం సోదరులకు చాలా పవిత్రమైన రోజు అని అన్నారు. అన్ని మతాల వారు ఎటువంటి విద్వే షాలు లేకుండా ఎల్లప్పుడూ కలిసిమెలిసి ఉండాలని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు, కార్యకర్తలకు, మీడియా మిత్రులకు అభినందనలు తెలియజేసారు.



# సిహెచ్‌సీలో జాయింట్ కమిషనర్ తనిఖీ

## - ఫార్మసీ స్టోర్ లాక్‌పై తీవ్ర అసంతృప్తి - సేవల మెరుగుదలపై దృష్టి
## - ఫార్మసీ స్టోర్ రూమ్‌కు తాళం వేయడంపై అసంతృప్తి

**కనేకల్ - సూర్య వాస్తవం :** పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్‌సీ)పై అనంతపురం జిల్లా జాయింట్ కమిషనర్ రమేష్ నాథ్ శనివారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా నిర్వహించిన ఈ తనిఖీలో ఆసుపత్రి పనితీరును సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని పేషెంట్ వార్డులు, ఆపరేషన్ థియేటర్లు, ఓపి విభాగం, ల్యాబ్ సౌకర్యాలు, డ్రెస్సింగ్ రూములు, శానిటేషన్ పరిస్థితులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. రోగులకు అందుతున్న వైద్య సేవల నాణ్యతపై ప్రత్యేకంగా ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సేవలపై ఫీడ్‌బ్యాక్ కూడా తీసుకున్నారు .ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్న ఆధునిక సౌకర్యాలనువినియోగించుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా ఏబీహెచ్‌ఏ యాప్‌ను ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకుని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ యాప్ ద్వారా వైద్య సేవలు మరింత సులభంగా పొందవచ్చని పేర్కొన్నారు. యాప్‌పై గ్రామస్థులకు అవగాహన కల్పించడంలో ఆసుపత్రి సిబ్బంది చురుకుగా వ్యవహరించాలని ఆదేశించారు. తనిఖీ సమయంలో ఫార్మసీ మెయిన్ స్టోర్ రూమ్ తాళాలు వేసి ఉండటం గమనించిన ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అత్యవసర సమయాల్లో మందులు అందుబాటులో ఉండేలా స్టోర్ ఎప్పుడూ సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఔషధాల నిల్వలు, వినియోగం, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సౌకర్యాలను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని తెలిపారు. ప్రతి ఉద్యోగి బాధ్యతతో పనిచేసి రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. అలాగే ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉండడం ఎంతో ముఖ్యం అని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా సిద్ధంగా ఉండాలని



చెప్పారు. రోగుల పట్ల నిర్లక్ష్యం చూపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రి పరిసరాల పరిశు భ్రతపై కూడా ఆయన దృష్టి సారించారు. శానిటేషన్ సిబ్బంది నిరంతరం శుభ్రత నిర్వహించాలని, రోగులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. ఈ తనిఖీ సమయంలో డాక్టర్ జనరల్ ఫిజీషియన్ రాజు, నర్సింగ్ ఆఫీసర్ తేజ, నర్సింగ్ ఆఫీసర్ పార్వతి, జిడిఏ సిరాజ్, సెక్యూరిటీ రాము మరియు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS
ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )